http://www.agnidharanews.com

# అగ్నిధార

సోమవారం 22 సెప్టెంబర్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# నేటి నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం

### జీఎస్టీ సంస్కరణలు 'నాగరిక దేవో భవ'ను ప్రతిబింబిస్తాయి
### జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు
### జీఎస్టీ సంస్కరణలతో దేశాభివృద్ధి వేగవంతం

- ఈ మార్పులు రాష్ట్రాల అభివృద్ధికి దోహదం చేస్తాయి
- "పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా జీఎస్టీ
- పేద, మధ్య తరగతి ప్రజలకు ఇది వారికి డబుల్ బొనాంజా.
- ఇప్పటికే రూ.12లక్షల వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం
- జీఎస్టీ సవరణలతో ఇప్పటివరకు 12శాతం పరిధిలో ఉన్న 99శాతం వస్తువులు 5శాతం పరిధిలోకి

## సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు



- తిప్పికొట్టిన భారత్
- ఆపరేషన్ సింధూర్ తర్వాత నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపులకు పాల్పడటం ఇదే తొలిసారి.



### టీఎస్ స్టిక్కర్ల స్థానంలో
## టిజీ స్టిక్కర్లు

- తెలంగాణ స్టేట్ పోలీస్ స్టిక్కర్లను తొలగించి, కొత్తగా 'తెలంగాణ పోలీస్' స్టిక్కర్లను అమర్చాలి
- అన్ని పెట్రోల్ వాహనాలు మరియు పోలీస్ స్టేషన్ వాహనాలను కొత్త రూపంలోకి తీసుకురావాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశం
- హైదరాబాద్ సిటీ పోలీసుల వద్ద ఉన్న అన్ని వాహనాలకు సుమారు రూ.1.6 కోట్ల వ్యయంతో ఈ ప్రక్రియ పూర్తి

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి గల గుర్తింపు గతంలో టిఎస్‌గా ఉండేది. ప్రభుత్వం దానిని కొత్తగా టిజీగా మార్చుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనకనుగుణంగా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన అన్ని వాహనాలపై ఉన్న తెలంగాణ - మిగతా3లో

### ఫిరాయింపు ఎమ్మెల్యేలకు
# కష్టాలు?



- సుప్రీం కోర్టు విధించిన గడువు సమీపిస్తోంది
- స్పీకర్ గడ్డం పసాద్‌కుమార్ వేగంగా ప్రక్రియ చేపడుతున్నారు.
- స్పీకర్ జారీ చేసిన అదనపు నోటీసులు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చలకు దారితీశాయి
- ఒకటి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఫోటోలు, విజ్ఞప్తులు వంటి ఆధారాలు. ఇవి బీఆర్ఎస్‌లోనే ఉన్నాము అనే వాదనను బలహీనపరుస్తున్నాయి
- రెండు, స్పీకర్ ఈ విషయాన్ని సీల్డ్ కవర్‌లో పంపడం వల్ల విచారణ గోప్యతను కాపాడుతూ, రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తోంది.


హైదరాబాద్

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు సుప్రీం కోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం పసాద్‌కుమార్ వేగంగా ప్రక్రియ చేపడుతున్నారు. తాజా చర్యలు అనూహ్యమైన మలుపును తీసుకొచ్చాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలపై డిఫెక్షన్ చట్టం ప్రకారం - మిగతా3లో



## మన టాలెంట్ చూసి భయపడుతున్నట్లున్నారు

- 'మన దేశంలోని యువత ప్రతిభకు అమెరికా భయపడినట్లుంది'
- టాలెంట్ పరంగా చూస్తే మనవాళ్లు మేటి
- దాన్ని చూసే అమెరికా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును అమాంతం పెంచేసిందంటూ నవ్వుతూ సెటైర్లు
- పలు దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ఎదురుచూస్తున్నాయి
- భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచకోవడానికి చాలా దేశాలు ముందు వరుసలో ఉన్నాయి
- కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్




## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం

- శ్రీలంక మహిళపై ఈడీ దర్యాప్తు
- భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు
- నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది.



## కొత్త వారికే వీసా వార్షిక రుసుము

- 'హెచ్1బీ' వీసా ఫీజు పెంపుపై వైట్ హౌస్ కీలక ప్రకటన
- నేటి నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాలి
- ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే
- ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదు

### సింగరేణి ఉద్యోగులకు
# దసరా అడ్వాన్స్


- వారి ఖాతాల్లో రూ.25వేలు, రూ.12,500!
- రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తాత్కాలిక ఉద్యోగులకు కూడా పండుగ అడ్వాన్స్
- రెగ్యులర్, తాత్కాలిక ఉద్యోగులకు అడ్వాన్స్ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అర్హులైన రెగ్యులర్ ఉద్యోగులకు 25వేల రూపాయలు చొప్పున దసరా అడ్వాన్స్

హైదరాబాద్

తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగలు చాలా ఘనంగా వైభవోపేతంగా జరుపుకుంటారు. ఈ రెండు పండుగలకు తెలంగాణ ప్రజలు చాలా ప్రాధాన్యతను ఇస్తారు. ఇక ప్రభుత్వాలు కూడా ఈ పండుగలకు ప్రజలకు సంతోషం కలిగేలా అనేక వరాలను ప్రకటిస్తూ ఉంటాయి .మరీ ముఖ్యంగా సింగరేణి అయితే తమ ఉద్యోగులకు దసరా పండుగకు శుభవార్త చెప్పి తీరుతుంది. ఈ ఏడాది దసరా పండుగకు కూడా సింగరేణి యాజమాన్యం ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. సింగరేణి ఉద్యోగులకు శుభవార్త సింగరేణి ఉద్యోగులు - మిగతా3లో




## కొచ్చి వాటర్ మెట్రో సరికొత్త రికార్డు



- 50 లక్షల ప్రయాణికులకు చేరిక
- వాటర్ మెట్రో ప్రారంభించిన 29 నెలల్లోనే 50 లక్షల ప్రయాణికులను గమ్య స్థానాలకు తీసుకెళ్లింది
- ఈ 50 లక్షల మెలురాయి ప్రయాణికునిగా ఆస్ట్రేలియాకు చెందిన నైనా నిలిచారు

## సీఎం రేవంత్ బరితెగించి మాట్లాడుతున్నారు



- హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..
- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
- వరద ముంపు బాధితులను రేవంత్ రెడ్డి పట్టించుకోలేదు
- తలసాని తనవంతు సహాయంగా బస్తీ వాసులను ఆదుకుంటున్నారు
- కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదట.. ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..?
- బతుకమ్మ పండుగ వచ్చిందని, పండుగ పూట వీధి దీపాలైనా వెలిగేటట్టు చూడాలి
- లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు

హైదరాబాద్

సికింద్రాబాద్ కస్తూర్బానగర్‌లో వరద ముంపునకు గురైన 1,500 కుటుంబాలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ నాలాలు క్లీన్ చేయటం లేదని విమర్శించారు. నగరంలో 7, 8 - మిగతా3లో

# నేటి నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం

**న్యూఢిల్లీ:** "నాగరిక్ దేవోభవ..నినాదంతో ముందుకెళ్తున్నాం. రోజువారీ జీవితంలో మనం అనేక విదేశీ వస్తువులు వాడుతున్నాం. వీటి వాడకం తగ్గించాలి. భారత్‌లో తయారైన వస్తువులే మనం వాడాలి. దేశ ప్రజలంతా స్వదేశీ మంత్రం పాటించాల్సిన అవసరం ఉంది. ప్రతి పౌరుడు స్వదేశీ ప్రతిజ్ఞ తీసుకోవాలి" అని దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీలో మార్పులు అమల్లోకి రానున్న నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన.. దేవీ నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కాబోతోందని, కొత్త చరిత్ర మొదలవుతోందని పేర్కొన్నారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయని, ఇవి అన్ని రంగాలకు ఎంతో ప్రయోజనకరమన్నారు.

నేటి నుంచి కొత్త జీఎస్టీ శ్లాబులు అమల్లోకి రానున్న విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజల ఆదాయం మిగులుతుందన్నారు ప్రధాని మోదీ. జీఎస్టీ 2.0పై ఆదివారం ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఆదాయం మిగులుతుంది. జీఎస్టీ సంస్కరణలతో దేశంలో అందరికి మేలు జరుగుతోంది. జీఎస్టీ సంస్కరణలో భారత వృద్ధి రేటు మరింత పెరుగుతోంది. 2017లో జీఎస్టీ అధ్యాయం మొదలైంది. అంతకుముందు ఎన్నోరకాల పన్నులు ఉండేవి. దేశంలోని అన్ని వర్గాలతోనూ చర్చించి ఈ సంస్కరణలు తెచ్చాం. రేపటి నుంచి కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. తాజా మార్పులతో వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పెట్టుబడుల ప్రవాహం



పెరుగుతుంది. ప్రజల పొదుపు పెరుగుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**డబుల్ బొనాంజా..**

"పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా జీఎస్టీ ఉంటుంది. ఇది వారికి డబుల్ బొనాంజా. ఇప్పటికే రూ.12లక్షల వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం. జీఎస్టీ సవరణలతో ఇప్పటివరకు 12శాతం పరిధిలో ఉన్న 99శాతం వస్తువులు 5శాతం పరిధిలోకి వచ్చాయి. రేపటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఆరోగ్య బీమా, ఔషధాల ధరలు తగ్గుతాయి. హోటల్స్ సేవలపై పన్నులు తగ్గించాం. జీఎస్టీతో వన్ నేషన్-వన్ ట్యాక్స్ స్వప్నం సాకారమైంది" అని ప్రధాని తన ప్రసంగంలో వివరించారు.

అంతకుముందు ఎన్నోరకాల పన్నులు ఉండేవి. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లాలన్నా పన్నులు కట్టాల్సి వచ్చేది. గతంలో బెంగళూరులో వస్తువులు హైదరాబాద్‌కు వచ్చి అమ్ముకోవాలంటే ఎంతో కష్టంగా ఉండేది. గతంలో టోల్,ట్యాక్స్‌లతో కంపెనీలు ఇబ్బంది పడేవి. ఆ ప్రభావం వినియోగదారులపై పడేది. 2024లో గెలిచిన తర్వాత జీఎస్టీలపై ప్రాధాన్యం ఇచ్చాం. జీఎస్టీ సంస్కరణలతో అన్నీ వర్గాలతో మాట్లాడాం. వన్ నేషన్ - వన్ ట్యాక్స్ కలలను సాకారం చేశాం. జీఎస్టీ సంస్కరణలతో దేశం మరింత బలపడుతుంది. రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం. ఈ చర్యలతో మధ్య తరగతి జీవితాల్లో ఎంతో మార్పు వచ్చింది. అన్నీ రంగాల్లో సంస్కరణలు వస్తుంటాయి. కొత్త జీఎస్టీతో వస్తువుల ధరలు మరింత తగ్గుతాయి. కొన్నింటిపై పూర్తి మినహాయింపు ఉంటుంది. కొత్తజీఎస్టీతో పేద మధ్య తరగతి ప్రజలకు డబుల్ బోనంజా. నాగరిక దేవోభవన అనే నినాదంలో ముందుకు వెళ్తున్నాం. ఆత్మ నిర్భర్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నాం. టీవీ,ఫ్రిజ్,ఇంటి నిర్మాణంపై ఖర్చు తగ్గుతుంది'అని తెలిపారు. మరోవైపు జీఎస్టీ సంస్కరణల వల్ల సంక్లిష్టమైన పన్నుల నుంచి వినియోగదారులు విముక్తి పొందారని ప్రధాని మోదీ తెలిపారు. ప్రతిరోజూ అవసరమైన వస్తువులు పన్ను రహితంగా లేదా 5 శాతం లేదా 18 శాతం జీఎస్టీ కింద ఉంటాయని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు డబుల్ బొనాంజాగా అభివర్ణించారు. ఎంఎస్ఎంఈలతోపాటు రాష్ట్రాలకు మేలు జరుగుతుందని చెప్పారు. 'స్వదేశీ శ్రేయస్సును పెంచుతుంది. భారత్‌లో తయారు చేసిన ఉత్పత్తులను మనం కొనుగోలు చేయాలి. ప్రతి ఇల్లు, షాపు స్వదేశీని సూచించాలి. ఇది జరిగినప్పుడు భారతదేశం అభివృద్ధి చెందుతుంది' అని మోదీ అన్నారు.

# మన టాలెంట్ చూసి భయపడుతున్నట్లున్నారు

**న్యూఢిల్లీ:** అమెరికా హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు రుసుము భారీ పెంచిన నేపథ్యంలో ఒకవైపు ఆందోళన నెలకొంది. యూఎస్ వెళ్లాలనుకునే భారతీయుల ఆశలకు దాదాపు గండిపడింది. సుమారు లక్ష అమెరికన్ డాలర్ల(రూ. 83 లక్షలు) రుసుము చెల్లిస్తే కానీ కొత్తగా హెచ్ 1 బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారిక అవకాశం ఉండదు. అంటే తమ దేశానికి రావొద్దని పరోక్షంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చేశారు. తమ దేశ సంపదను భారతీయులు కొల్లగొట్టేస్తున్నారనే భయం ట్రంప్‌లో మొదలైనట్లుంది. భారతీయుల్లో టాలెంట్‌కు కొదవ లేకపోవడంతో అమెరికాలోని అవకాశాలను ఇట్టే అందిపుచ్చుకుంటున్నారు. ఈ తరుణంలో హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుము పెంపుతో దీనిని అడ్డుకోవాలనే ప్రయత్నంలో భాగంగా ట్రంప్ తన అసూయను బయటపెట్టేసుకున్నారు. ఎప్పుడూ లేని విధంగా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును పెంచేశారు. దీనిపై కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. ' మన దేశంలోని యువత ప్రతిభకు అమెరికా భయపడినట్లుంది' అంటూ చమత్కరించారు. ఇదే విషయంపై ఓ జాతీయ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గోయల్ మాట్లాడారు. రేపు(సోమవారం, సెప్టెంబర్ 22వ తేదీ) వాణిజ్య చర్చల్లో భాగంగా అమెరికా పర్యటనకు బయల్దేరి



వెళ్లనున్నారు గోయల్. అయితే ముందుగానే అమెరికా విధించిన హెచ్ 1 బీ వీసా రుసుముకు సంబంధించి ఎదురైన ప్రశ్నకు గోయల్ స్పందించారు. దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. టాలెంట్ పరంగా చూస్తే మనవాళ్లు మేటి అని, దాన్ని చూసే అమెరికా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును అమాంతం పెంచేసిందంటూ నవ్వుతూ సెటైర్లు వేశారు. 'మన ప్రతిభను చూసి వాళ్ళు కూడా కొంచెం భయపడుతున్నారు. దానికి కూడా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు' అని చమత్కరించారు. పలు దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ఎదురుచూస్తున్నాయని, భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచకోవడానికి చాలా దేశాలు ముందు వరుసలో ఉన్నాయన్నారు. కాగా, నేటి(ఆదివారం, సెప్టెంబర్ 21వ తేదీ) నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే వర్తించనుంది. ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు తాజాగా విడుదల చేసిన 'ప్రోక్లమేషన్ ఆఫ్ రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సర్టెన్ నాన్ఇమ్మిగ్రెంట్ వర్కర్స్' ప్రకటన ప్రకారం హెచ్ 1బీ వీసాలపై కీలకమైన పరిమితులు విధించింది. ట్రంప్ ఆదేశాలను అమలు చేసే యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇదిలా ఉంచితే, పీయూష్ గోయల్ భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 22న అమెరికాకు పయనం కానున్నారు. సెప్టెంబర్ 16న ఢిల్లీలో అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ బృందం.. భారత ప్రతినిధి రాజేష్ అగర్వాల్ తో జరిపిన ఏడు గంటల సుదీర్ఘ సమావేశం తర్వాత ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానంగా రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా విధించిన సుంకాలను తగ్గించడం ఈ చర్చల్లో ఒక కీలక అంశం కానుంది.

# కొత్త వారికే వీసా వార్షిక రుసుము

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1 బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఆ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో వైట్‌హౌస్ కీలక ప్రకటన చేసింది. నేటి నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు తాజాగా విడుదల చేసిన 'ప్రోక్లమేషన్ ఆఫ్ రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సర్టెన్ నాన్ఇమ్మిగ్రెంట్ వర్కర్స్' ప్రకటన ప్రకారం హెచ్ 1బీ వీసాలపై కీలకమైన పరిమితులు విధించింది. ట్రంప్ ఆదేశాలను అమలు చేసే యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆ మార్గ దర్శకాల ప్రకారం.. హెచ్ 1 బీ వీసా పొందిన ఈ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చింది.

**మినహాయింపులు:**

అమెరికా పౌరుల జీవిత భాగస్వాములు, పిల్లలు

అమెరికాలో స్థిర నివాసం ఉన్న వ్యక్తులు




వ్యవసాయం, మాంసం ప్రాసెసింగ్, ప్యాకింగ్ హౌసులు, రవాణా వంటి రంగాల్లో పనిచేసే కార్మికులకు మినహాయింపు

ఆరోగ్య సంరక్షణ రంగంలోకి వచ్చే ముఖ్యమైన విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు మినహాయింపు ఉంటుంది.

ఈ నిబంధనలు అమెరికాకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్న కొత్త వీసా దారులకు మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే దాఖలైన కానీ ఇంకా వీసా పొందని ధరఖాస్తు దారులకు మాత్రమే వర్తిస్తుంది.

**ఏమిటీ హెచ్-1బీ వీసా?**

విదేశీ నిపుణులను అమెరికాలోని కంపెనీలు ఉద్యోగాల్లో నియమించుకోవడానికి వీలుగా 1990వ దశకంలో అమెరికా ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ చట్టం ద్వారా హెచ్%-%1బీ వీసాలను ప్రవేశపెట్టింది. ఈ వీసాలతో లక్షలాది మంది విదేశీయులు అమెరికాలో ఉద్యోగాలు సంపాదించారు. ఇక్కడే స్థిరపడ్డారు. క్రమంగా పౌరసత్వం కూడా పొందారు. హెచ్%-%1బీ వీసా దరఖాస్తు ఫీజు ప్రస్తుతం 2 వేల డాలర్ల నుంచి 5 వేల డాలర్ల (రూ.1.76 లక్షలు%-% రూ.4.40 లక్షలు) దాకా ఉంది. తొలుత మూడేళ్ల కాలానికి హెచ్%-%1బీ వీసా జారీ చేస్తారు. అవసరాన్ని బట్టి మరో మూడేళ్లు పొడిగిస్తారు. ఈ వీసాలతో అత్యధికంగా ప్రయోజనం పొందుతున్నది భారత నిపుణులే. ఆ తర్వాత చైనా నిపుణులు ఉంటున్నారు. భారత్‌లో ఇంజనీరింగ్ విద్య అభ్యసించిన విద్యార్థుల కల హెచ్-1బీ వీసా అంటే అతిశయోక్తి కాదు. దీని గురించి తెలియనివాళ్లు దాదాపు ఉండరు. సాధారణంగా హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజుతోపాటు ఇతర రుసుములను కంపెనీలే భరిస్తాయి. ఇకపై దీనికోసం ఏటా ఒక్కో విదేశీ ఉద్యోగిపై రూ.88 లక్షలకుపైగా చెల్లించాల్సి రావడం అమెరికా సంస్థలకు పెనుభారమే. అది పరోక్షంగా విదేశీ ఉద్యోగులకు.. ముఖ్యంగా భారతీయులకు నష్టం చేకూర్చనుంది. కంపెనీల అవసరాలు తీర్చేలా అత్యధిక ప్రతిభాపాటవాలు ఉంటే తప్ప హెచ్%-%1బీ వీసాతో అమెరికాలో ఉద్యోగం పొందడం దుర్లభమేనని అంటున్నారు.

# ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఎకౌంట్ హ్యాక్..
# పాక్, టర్కీ జెండాలు పోస్ట్ చేసిన హ్యాకర్లు

**ముంబై:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేకు చెందిన సోషల్ మీడియా 'ఎక్స్' ఎకౌంట్ ఆదివారం హ్యాక్ అయ్యింది. హ్యాకర్లు అందులో పాకిస్థాన్, టర్కీ జండాల ఫొటోలను పోస్ట్ చేశారు. దీనిని గుర్తించిన ఏక్‌నాథ్ షిండే సోషల్ మీడియా పర్యవేక్షణ అధికారులు సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆసియా కప్‌లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య రెండో మ్యాచ్ ఆదివారం జరుగనున్నది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే ఎక్స్ ఖాతా హ్యాక్ అయ్యింది. ఇస్లామిక్ దేశాలైన పాకిస్థాన్, టర్కీ జండాల ఫొటోలను హ్యాకర్లు అందులో పోస్ట్ చేశారు. కాగా, ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఎకౌంట్‌ను పర్యవేక్షించే అధికారి దీనిని గమనించారు. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించారు. ఈ నేపథ్యంలో సుమారు 45 నిమిషాల తర్వాత హ్యాక్ అయిన ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఖాతాను పునరుద్ధరించినట్లు ఆ అధికారి వెల్లడించారు.



## సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు..



సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపులకు పాల్పడటం ఇదే తొలిసారి. శనివారం సాయంత్రం జమ్ముకశ్మీర్ లోని కుప్వారా జిల్లాలో నౌగామ్ సెక్టార్ దగ్గర భారత్ - పాకిస్థాన్ బలగాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. శనివారం సాయంత్రం ఎల్‌వోసీ వెంబడి పాకిస్థాన్ బలగాలు భారత స్థావరాలపై నాలుగు రౌండ్లు కాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు. ఆ కాల్పులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. దాదాపు ఒక గంటపాటు కొనసాగిన కాల్పుల్లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పాయి. అయితే ఆ ఘటనకు సంబంధించి భారత సైన్యం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం




**చెన్నై:** నిషేధిత తమిళ ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్టీటీఈ) పునరుద్ధరణకు శ్రీలంక మహిళ ప్రయత్నించింది. నకిలీ పాస్‌పోర్ట్ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆమెపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఆమెను ప్రశ్నించనున్నది. శ్రీలంక జాతీయురాలైన లెచ్చుమనన్ మేరీ ఫ్రాన్సిస్కా 2019 డిసెంబర్‌లో టూరిస్ట్ వీసాపై భారత్‌కు వచ్చింది. అయితే వీసా గడువు ముగిసిన తర్వాత కూడా చెన్నైలో ఉండటంతో పాటు నకిలీ పత్రాల ద్వారా భారత్ పాస్‌పోర్ట్ పొందింది. ఈ నేపథ్యంలో 2021 అక్టోబర్‌లో చెన్నై విమానాశ్రయంలో మేరీ ఫ్రాన్సిస్కాను తమిళనాడు సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా, నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది. యాక్టివ్‌గా లేని బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేయడం, ఎల్టీటీఈ క్యాడర్ల పునఃసమూహానికి సహాయపడేందుకు నిధులు మళ్లించేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి. ఆమె వాంగ్మూలాల ఆధారంగా టీ కెన్నిస్టన్ ఫెర్నాండో, కే బాస్కరన్ సహా మరో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.

మరోవైపు ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించారు. డెన్మార్క్‌లో స్థిరపడిన శ్రీలంక తమిళుడు, మాజీ ఎల్టీటీఈ కార్యకర్త ఉమాకాంతన్‌తో శ్రీలంక మహిళకు సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఉమాకాంతన్ సూచనల మేరకు పనిచేస్తున్న ఫ్రాన్సిస్కా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లోని నిష్క్రియాత్మక ఖాతా నుంచి రూ.42 కోట్లకు పైగా మళ్లించేందుకు ప్రయత్నించినట్లు ఎన్ఐఏ ఆరోపించింది. ఈ కుట్రలో భాగంగా సహచరులకు విదేశీ చెల్లింపులు ఆమె జరిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. కాగా, 2021 అక్టోబర్‌లో అరెస్ట్ అయినప్పటి నుంచి పుళల్ సెంట్రల్ జైలులో మేరీ ఫ్రాన్సిస్కా ఉన్నది. ఎల్టీటీఈ పునరుద్ధరణ కోసం మనీలాండరింగ్‌కు ఆమె పాల్పడినట్లు ఈడీ ఆరోపించింది. దీంతో జైలు ఆవరణలో రెండు రోజుల పాటు ఆమెను ప్రశ్నించేందుకు కోర్టు అనుమతిని ఈడీ కోరింది. దీనికి అంగీకరించిన కోర్టు 'విచిత్రమైన కేసు'గా అభివర్ణించింది. ఫ్రాన్సిస్కా విచారణ కోసం ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఇతర అవసరమైన పరికరాలను ఈడీ అధికారులు జైలులోకి తీసుకెళ్లడానికి కోర్టు అనుమతించింది.

## కొచ్చి వాటర్ మెట్రో సరికొత్త రికార్డు..



**కొచ్చి :** కేరళలోని కొచ్చి వాటర్ మెట్రో ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. వాటర్ మెట్రో ప్రారంభించిన 29 నెలల్లోనే 50 లక్షల ప్రయాణికులను గమ్య స్థానాలకు తీసుకెళ్లిందని సంబంధిత అధికారులు ఆదివారం తెలిపారు. ఈ 50 లక్షల మెలురాయి ప్రయాణికునిగా ఆస్ట్రేలియాకు చెందిన నైనా నిలిచారు. శనివారం మధ్యాహ్నం ఫోర్ట్ కొచ్చికి ప్రయాణించేందుకు హైకోర్టు టెర్మినల్‌లో నైనా టిక్కెట్ కొనుగోలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కొచ్చి మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ లోక్‌నాథ్ బెహెరా నైనాకు ఒక బహుమతినిచ్చారు. పరిమిత సంఖ్యలో, రూట్లలో నడుస్తున్నప్పటికీ, వాటర్ మెట్రో సౌకర్యవంతమైన , అధిక నాణ్యత ప్రయాణ అనుభవాన్ని అందించడం కారణంగా ఈ విజయం సాధ్యమైందని బెహెరా పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వం ఏప్రిల్ 2023, ఏప్రిల్ 25న ప్రారంభించిన కొచ్చి వాటర్ మెట్రో స్థానికులతో పాటు పర్యాటకులలో ప్రజాదరణ పొందింది. అధికారిక ప్రకటన ప్రకారం ఈ ప్రాజెక్ట్‌తో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రపంచ బ్యాంకు తన సంసిద్ధతను వ్యక్తం చేసిందని వార్తా సంస్థ పీటీఐ తెలిపింది. కొచ్చి వాటర్ మెట్రో తన పనితీరు కారణంగా పలు అవార్డులను కూడా అందుకుంది. ప్రస్తుతానికి కొచ్చి వాటర్ మెట్రోలో హైకోర్టు, ఫోర్ట్ కొచ్చి, వైపీన్, బోల్గట్టి, ములవుకాడ్ సౌత్ చిత్తూరు, చేరనల్లూర్, ఎలంకుళం, వైట్టిల, కక్కనాడ్ సహా 10 టెర్మినల్స్‌లో 20 బోట్లు పనిచేస్తున్నాయి. ప్రతిరోజూ ఉదయం 7.30 నుండి రాత్రి 9 గంటల వరకు కొచ్చి వాటర్ మెట్రో సర్వీసులు నడుస్తున్నాయి. రోజుకు 125 ట్రిప్పులు తిప్పుతున్నారు. కొచ్చి వాటర్ మెట్రో ప్రారంభించిన 107 రోజుల్లోనే మొదటి 10 లక్షల మంది ప్రయాణికులు నమోదయ్యారు. ఆ తర్వాత 95 రోజుల్లో 20 లక్షలు, 185 రోజుల్లో 30 లక్షలు, 160 రోజుల్లో 40 లక్షల మంది నమోదయ్యాయి. తదుపరి 161 రోజుల్లో 50 లక్షల మంది ప్రయాణికుల రికార్డును చేరుకుందని సంబంధిత అధికారి తెలిపారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కష్టాలు?

-మొదటిపేజీ తరువాయి

చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ జారీ చేసిన అదనపు నోటీసులు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చలకు దారితీశాయి. 2024లో బీఆర్ఎస్‌లోని పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో ఫిరాయింపు వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు ? పోచారం శ్రీనివాస్ రెడ్డి (బంస్వాడ), కల్యా యాదయ్య (చేవెల్ల), ఎం. సంజయ్ కుమార్ (జగిత్యాల), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గుడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికేపుడి గాంధీ (సేరిలింగంపల్లి), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), తెల్లం వెంకట రావు (భద్రాచలం) ? బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచినా పార్టీ మారారు. బీఆర్ఎస్ నేతలు ఈ మార్పును ఫిరాయింపుగా భావించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఎటూ తేల్చకపోవడంతో గులాబీ నేతలు హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు జూలై 31, 2025 నాటి తీర్పులో స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడంతో ప్రక్రియ వేగపడింది. ఫిబ్రవరి 2025లో మొదటి నోటీసులు జారీ అయినప్పటికీ, ఎమ్మెల్యేలు తమకు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని సమాధానాలు ఇచ్చారు. ఈ సమాధానాలు బీఆర్ఎస్ నేతలకు పంపబడిన తర్వాత, ఆ పార్టీ తరఫున జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ వంటి నేతలు రీజాయిండర్లు సమర్పించారు.ఆగస్టు 2025 చివరిలో స్పీకర్ అదనపు నోటీసులు జారీ చేసి, మరిన్ని ఆధారాలు సమర్పించమని ఆరుగురు ఎమ్మెల్యేలు ? సంజయ్,



పోచారం, కలె యాదయ్య, తెల్లం వెంకట రావు, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డిని ఆదేశించారు. ఈ నోటీసులు డిఫెక్షన్ చట్టం (10వ షెడ్యూల్) ప్రకారం విచారణను లోతుగా చేయడానికి ఉద్దేశించబడ్డాయి. స్పీకర్ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవేత్తల సలహాలతో ఈ చర్య తీసుకున్నారు, ఎందుకంటే మొదటి సమాధానాలు బీఆర్ఎస్ ఫిర్యాదులకు సంతృప్తి చెయ్యలేదు. ఈ అనూహ్య చర్య రెండు కారణాల వల్ల ఆసక్తికరంగా మారింది. ఒకటి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఫొటోలు, విజ్ఞప్తులు వంటి ఆధారాలు. ఇవి బీఆర్ఎస్‌లోనే ఉన్నాము అనే వాదనను బలహీనపరుస్తున్నాయి. రెండు, స్పీకర్ ఈ విషయాన్ని సీల్డ్ కవర్‌లో పంపడం వల్ల విచారణ గోప్యతను కాపాడుతూ, రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఈ ఎమ్మెల్యేలను 'ప్రజల మండేట్‌ను ద్రోహం చేసినవారు'గా విమర్శిస్తున్నారు. ఉప ఎన్నికలకు డమాండ్ చేస్తున్నారు.మొత్తంగా ఈ పరిణామం కాంగ్రెస్‌కు సవాలుగా మారింది, ఎందుకంటే పది సీట్లు కోల్పోతే అసెంబ్లీ మెజారిటీకి ప్రభావితమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని 'సాధారణ ప్రక్రియ'గా వర్ణించినప్పటికీ, ఎమ్మెల్యేలు న్యాయ సలహాలతో సమాధానాలు ఇవ్వాలని చెప్పారు. బీఆర్ఎస్ వర్గాలు ఇది 'అనైతిక రాజకీయాలకు' బహిరంగత్వం అని వాదిస్తూ, ఈ కేసు తమ పార్టీకి మార్గదర్శకంగా మారుతుందని ఆశిస్తున్నాయి.

# సిటీలో కేబుల్ కష్టాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో నెల రోజులుగా ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్స్‌ను అధికారులు కత్తిరించడంతో ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేలాడే తీగలను తొలగించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలు, ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల సచివాలయం వంటి కీలక సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యుత్ స్తంభాలపై సుమారు 2 వేల కిలోమీటర్ల పొడవైన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, మరియు టెలిఫోన్ కేబుల్స్ ఉన్నాయి. ఈ కేబుల్స్ నగర జీవనానికి అత్యవసరమైనవి. అయితే, వేలాడే తీగలు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని, ఇటీవల రామాంతాపూర్‌లో జరిగిన ప్రమాదం వంటి సంఘటనలు జరుగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీని పరిష్కారంగా, కోర్టు ఆదేశాలతో అధికారులు కేబుల్స్‌ను తొలగిస్తున్నారు. కానీ, ఈ చర్యలు సమస్యను పరిష్కరించడానికి బదులు, సచివాలయం వంటి కీలక ప్రాంతాల్లో సేవల నిలిచిపోవడానికి దారితీశాయి. వర్క్ ఫ్రం హోం ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైకోర్టు ఆదేశాలను అమలు చేసే క్రమంలో అధికారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కేబుల్స్‌ను నిర్వహించే ఆపరేటర్లు లేదా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లపై చర్యలు తీసుకోవడానికి బదులు, అధికారులు కేబుల్స్‌ను నేరుగా కత్తిరించడం ద్వారా ప్రజలకు సేవలను ఆపేస్తున్నారు. ఇది ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోంది. టీవీ ప్రసారాలు నిలిచిపోవడం, ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడం, మరియు ఆన్‌లైన్ తరగతులకు అంతరాయం కలగడం వంటి సమస్యలు





తలెత్తాయి. ఈ చర్యలు చిన్న వ్యాపారాలను మూతపడే పరిస్థితికి తీసుకొస్తున్నాయి.ఇంటర్నెట్, టెలీకమ్యూనికేషన్ సేవలు నీటి, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలుగా మారాయి. చట్టప్రకారం, బిల్లులు చెల్లించే ప్రజలకు ఈ సేవలు అందించడం సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత. అయితే, అధికారుల నిర్ణయాలు ఈ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో సుప్రీం కోర్టు కూడా ఇంటర్నెట్ సేవలను అంతరాయం కలిగించడం ప్రజల హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. అయినప్పటికీ, హైదరాబాద్‌లో ఈ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు.ఈ సమస్యకు పరిష్కారంగా, అధికారులు కేబుల్ నిర్వాహకులు, సర్వీస్ ప్రొవైడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. వేలాడే తీగల సమస్యను పరిష్కరించడానికి కేబుల్స్‌ను సరిగ్గా నిర్వహించేలా నిబంధనలు అమలు చేయాలి, కానీ సేవలను నిలిపివేయడం సరైన పరిష్కారం కాదు. సమస్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం ద్వారా, ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చు. అలాగే, ఇంటర్నెట్ మరియు కేబుల్ సేవలను పునరుద్ధరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

# జీరో పర్మిషన్‌తో ఎడా పెడా నిర్మాణాలు

**హైదరాబాద్ :** నిజాంపేట్ కార్పొరేషన్ లో అక్ర మార్కులు రెచ్చిపోతున్నారు. ఏలా నిర్మిస్తే మాకెవ్వడు అడ్డు అనేలా విర్రవీగుతూ ఎడా పెడా అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నారు.అంతంతా మాత్రమే అనుమతులు తీసుకొని అక్రమాల రాజ్యాలను నెలకొలపుతున్నారు.కమర్షియల్ భవంతులు ప్రమాద పుటంచున భవనాలు, అక్రమ షెడ్స్ నిర్మిస్తూ మున్సిపల్ ఆదాయానికి శఠగోపం పెడుతున్నారు.కళ్లేదుటే మున్సిపల్ ఆదాయానికి రూ. కోట్లు నష్టం చేస్తూ, పట్టణ ప్రణాళికను చిన్నా భిన్నం చేస్తూ ధర్జాగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కంట్రోల్ చేయాల్సిన మున్సిపల్ అధికార యంత్రాం గం చేష్టలుడిగి చూస్తూ కూర్చోవడం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జీపీఆర్ లే అవుట్ లో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు,పాక్షిక అనుమతు లు తీసుకుని కొందరు, అక్రమ షెడ్స్ వేస్తూ ఇంకొందరు ఇలా అక్రమ నిర్మాణాలు చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడు తున్నారు.రూ. కోట్లలో మున్సిపల్ ఆదా యం అక్రమ నిర్మాణాలతో కోల్పోతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవ డం లేదు. ఇక్కడ ఓ బిల్డర్ హెచ్ఎండీఏ అనుమతులు తీసుకొని సుమారు 400 చదరపు గజాల విస్తీర్ణంలో రెండు భవంతులు నిర్మిస్తున్నాడు.ఈ భవంతులను హెచ్ఎండీఏ అప్రూవల్ ప్లాన్ ప్రకారం కాకుండా ప్లాన్ వైలేట్ చేస్తూ అక్రమ ఫ్లోర్స్ నిర్మాణం చేపట్టాడు.వాటర్ ట్యాంక్ సాకుతో మరో 2బీహెచ్కే నిర్మాణం కోసం స్లాబ్స్ వేసి వదిలేశాడు. హెచ్ ఎం డీ ఏ నుండి ఓసీ, మార్టిగేజ్ లు రిలీజ్ అయ్యా క సడీ సప్పుడు కాకుండా దొంగ చాటుగా మరో అక్రమ నిర్మాణం చేపట్టెందుకు కుయుక్తులు పన్నుతు న్నాడు.



ప్లాన్ ప్రకారం కాకుండా ఇలా ఎందుకు ఎక్స్ట్రా స్లాబ్స్ వేశావ్ అని మున్సిపల్ సిబ్బంది ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ తన ప్రాపర్ అప్రూవల్ ప్లాన్ షో చేయకుండా అధికారులకు సవాల్ విసురుతు న్నాడు.జీపీఆర్ లే అవుట్ లో మరో బిల్డర్ ఏ మాత్రం మున్సిపల్ అనుమతులు లేకుండా సుమా రు 250 చదరపు గజాల విస్తీర్ణం లో ధర్జాగా జీ +1 భవంతి నిర్మిస్తున్నాడు.ఇక్కడ ఆర్ఓ గా పని చేసి వెళ్లిన ఓ అధికారి ప్రస్తుతం పక్క మున్సిపాలిటీ లో కమిషనర్ గా విధులు చేపడుతున్నాడు.ఆ కమిషనర్ ఇక్కడి నిజాంపేట్ మున్సిపల్ అధికారులకు ఆ అక్రమ నిర్మాణం తనదే అక్కడికి వెళ్ళకండి అంటూ హుకుం జారీ చేయడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు గప్ చుప్ గా ఉంటూ అక్రమ నిర్మాణంకు ప్రత్యక్ష సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే ప్రాంతంలో మరో బిల్డర్ సుమారు 200 చదరపు గజాలలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా జీ+2 బిల్డింగ్ నిర్మించి ధర్జాగా కమర్షియల్ షెటర్స్ ఏర్పాటు చేశాడు. ఈ భవంతి పై కోర్టు లో స్టేటస్ కో ఉన్నా చక చకా అక్రమ నిర్మాణం పనులు చేపడుతూ అధికారులకు సవాల్ విసురుతున్నాడు.అలాగే ఏడీఆర్ హై రైజ్ బిల్డింగ్స్ సమీపంలో సైతం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్స్ నిర్మాణం ధర్జాగా చేపడుతూ అక్రమార్కులు రాజ్యం ఏలు తున్నారు.ఇలాంటి అక్రమ నిర్మాణాల పరంపర నిజాంపేట్ కార్పొరేషన్ లో నిత్యం చోటు చేసుకోవడం అధికారులు మౌనం వహించడం పై పలు ఆరోపణలు వెలువడుతున్నాయి.అయితే ఈ అక్రమ నిర్మాణలపై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీపీవో వివరణ కొరకు ఫోన్ ద్వారా సంప్రదించగా స్పందించడం లేదు.

## టిఎస్ స్టిక్కర్ల స్థానంలో టిజీ స్టిక్కర్లు




-మొదటిపేజీ తరువాయి

స్టేట్ పోలీస్ స్టిక్కర్లను తొలగించి, కొత్తగా 'తెలంగాణ పోలీస్' స్టిక్కర్లను అమర్చాలని, అన్ని పెట్రోల్ వాహనాలు మరియు పోలీస్ స్టేషన్ వాహనాలను కొత్త రూపంలోకి తీసుకురావాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారు. దీనికి సంబంధించి సీఎఆర్ హెడ్‌క్వార్టర్స్ అధికారులు మొత్తం 188 ప్రభుత్వ వాహనాలపై పాత టిఎస్ స్టిక్కర్లను తొలగించి, వాటి స్థానంలో కొత్త టిజీ స్టిక్కర్లను అమర్చే ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ సిటీ పోలీసుల వద్ద ఉన్న అన్ని వాహనాలకు సుమారు రూ.1.6 కోట్ల వ్యయంతో ఈ ప్రక్రియ పూర్తిచేయబడింది. ఇందులో ప్రతి వాహనంపై స్టిక్కర్లను తొలగించడం, వాటి స్థానంలో తెలంగాణ పోలీస్ స్టిక్కర్లను అమర్చడం, మెషిన్ పాలిషింగ్ చేయడం, అవసరమైతే బంపర్లు, డోర్లు, ప్యానెళ్లపై డెంటింగ్ మరియు పెయింటింగ్ చేయడం వంటి పనులు చేశారు. ఈ విధంగా వాహనాలను సరైన స్థితిలో ఉంచారు అని అధికారులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు స్టిక్రరింగ్ ప్రక్రియ పూర్తయిన 134 పెట్రోలింగ్ వాహనాలను సీఎఆర్ హెడ్‌క్వార్టర్స్ అధికారులు పునఃప్రారంభించారు. దీని వలన నగరంలోని శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిరోధం, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనతో పాటు పోలీసుల పటిష్ఠత కొనసాగించడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలోని ఇతర వాహనాలు ట్రాఫిక్ ఏసీపీ, ఇన్స్పెక్టర్, పైలట్ వాహనాలు, అలాగే ఇంటర్‌సెప్టర్ వాహనాలు కూడా రాబోయే కొన్ని రోజుల్లో స్టిక్కరింగ్ ప్రక్రియ పూర్తిచేసి, అవి కూడా పూర్తి స్థాయిలో సక్రమ స్థితిలోకి మారుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వాహనాల డ్రైవర్లకు వాటిని శుభ్రంగా, సక్రమ స్థితిలో ఉంచే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన అధికారులు పాల్గొన్నారు

## సింగరేణి ఉద్యోగులకు దసరా అడ్వాన్స్

-మొదటిపేజీ తరువాయి



దసరా పండుగను ఘనంగా జరుపుకోవడానికి పండుగ అడ్వాన్స్ ముందే ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు నిన్న ఉత్తర్వులు కూడా జారీ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తాత్కాలిక ఉద్యోగులకు కూడా పండుగ అడ్వాన్స్ చెల్లించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించడంతో తాత్కాలిక ఉద్యోగులు సైతం అడ్వాన్సుగా డబ్బులు పొందనున్నారు. రెగ్యులర్, తాత్కాలిక ఉద్యోగులకు అడ్వాన్స్ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అర్హులైన రెగ్యులర్ ఉద్యోగులకు 25వేల రూపాయలు చొప్పున దసరా అడ్వాన్స్ ను అందించనున్నారు. అదేవిధంగా తాత్కాలిక ఉద్యోగులకు, కార్మికులకు 12,500 చొప్పున అడ్వాన్స్ ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఈ డబ్బులు వారికి ఈనెల 23వ తేదీన ఖాతాలలో జమ చేస్తామని యాజమాన్యం ప్రకటన చేసింది. 2024 25 ఆర్థిక సంవత్సరం సింగరేణి లాభాలు ఇదిలా ఉంటే 2024 25 ఆర్థిక సంవత్సరం పూర్తి దాదాపు ఐదున్నర నెలలు కావస్తుంది. ఇంతవరకు సింగరేణి యాజమాన్యం లాభాలను ప్రకటించలేదు. సింగరేణి యాజమాన్యం లాభాలను వెల్లడించిన కొద్ది రోజుల వ్యవధిలో అందులోనుండి కార్మికులకు చెల్లించాల్సిన వాటాను సీఎం నిర్ణయించడం ఎన్నో ఏళ్ల నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో సింగరేణి గుర్తింపు సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆయనతో దీనిపై మాట్లాడారు. సింగరేణి లాభాల వాటాపై సీఎం సానుకూల స్పందన సింగరేణి సంస్థకు సంబంధించిన కీలక అంశాల పైన చర్చలు జరిపిన కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి గుర్తింపు సంఘం యూనియన్ గౌరవాధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు సింగరేణి లాభాల వాటాను 35 శాతానికి పెంచాలని ఆయన ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. దీనికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించారు.

## సీఎం రేవంత్ బరితెగించి మాట్లాడుతున్నారు..

-మొదటిపేజీ తరువాయి



మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు చనిపోవడానికి కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు.

**ప్రభుత్వం విఫలమైంది..**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. వరద ముంపు బాధితులను రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని మండిపడ్డారు. తలసాని తనవంతు సహాయంగా బస్తీ వాసులను ఆదుకుంటున్నారని తెలిపారు. నగరంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. గుంతలు పూడ్చే తెలివి లేదుగాని ఫోర్త్ సిటీ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముందు సిటీలో నాలాలు, రోడ్లు బాగు చేయాలంటూ హితవు పలికారు. పోర్టు సిటీ కాంట్రాక్టర్ల కోసం ఆరాటం ఎందుకని ఆయన ప్రశ్నించారు.

**ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..?**

కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదట.. ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తాము పార్టీ మారినట్లు ట్విట్టర్‌లో పెట్టుకున్నారని గుర్తు చేశారు. పది మందిని పార్టీలో చేర్చుకున్నామని పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని కండువా కప్పుకున్నంత మాత్రాన పార్టీ మారినట్టు కాదని సీఎం సిగ్గు లేకుండా చెబుతున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలకు సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. బతుకమ్మ పండుగ వచ్చిందని, పండుగ పూట వీధి దీపాలైనా వెలిగేటట్టు చూడాలని హరీష్ రావు కోరారు. లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని ఆరోపించారు. మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువ ఇది రేవంత్ పాలన అని ఎద్దేవా చేశారు. పండగ పూటైనా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి బతుకమ్మ పండుగను జరుపుకునేటట్టు చూడాలని కోరారు. వరదల్లో మునిగిపోయిన పంట పొలాలకు పరిహారం అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## సంపాదకీయం

# మావోయిస్టుల్లో మార్పు సాధ్యమేనా

ఆపరేషన్ కగార్.. మావోయిస్టులను కంగారెత్తిస్తున్నాయి. అందుకే కాల్పుల విరమణ పాటిద్దాం.. చర్చలకు సిద్ధం అని చెప్పడం సంచలనంగా మారింది.ఇకపై ప్రజా పోరాటాల్లో పాల్గొంటామన్న మావోలు. మావోయిస్టు పార్టీ తీసుకున్న సంచలన నిర్ణయం చుట్టూ పెద్ద కథే నడుస్తోంది. ఆయుధాలను వదిలి సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ పాటించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేటెస్ట్ గా ఒక ప్రకటన రిలీజ్ అయింది. అభయ్ పేరుతో చలామణి అవుతున్న కిషన్ సోదరుడు మల్లోజుల వేణుగోపాల్ ఫోటోను తాజా స్టేట్ మెంట్లో ప్రింట్ చేశారు. అంతే కాదు ప్రజాభిప్రాయాలు పంచుకునేందుకు ఫేస్ బుక్, ఈ మెయిల్ ఐడీలను జత చేశారు. నిజానికి మావోయిస్టులు గతంలో ఎన్నడూ ఇలా చేసిన దాఖలాల్లేవు. కానీ ఇది నిజమే అంటున్నారు. నెల రోజుల తర్వాత బయటికొచ్చిన స్టేట్మెంట్. ఆగస్టు 15వ తేదీతో ఉన్న ఈ స్టేట్ మెంట్ నెల రోజుల తర్వాత అంటే సెప్టెంబర్ 16న రాత్రి వెలుగులోకి వచ్చింది. శాంతి చర్చకు సిద్ధమే అన్న సంకేతాలు పంపారు. ఈఏడాది మార్చి నుంచి మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వంతో శాంతిచర్చలకు నిజాయతీగా ప్రయత్నిస్తోందని, మే 10న పార్టీ ప్రధాన కార్యదర్శి స్వయంగా పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్లు ప్రస్తావించారు. ప్రభుత్వానికి కాల్పుల విరమణ ప్రతిపాదించారు. అయితే కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా రియాక్ట్ కాలేదు. ఒకవైపు తుపాకులు చేతబట్టి ఇంకోవైపు చర్చలు అంటే ఎలా అని క్వశ్చన్ కూడా చేశారు. వీటికి తోడు 2024 జనవరి నుంచి బలగాలతో కూంబింగ్ ముమ్మరం చేయించి దొరికితే ఎన్ కౌంటర్ అన్నట్లుగా వ్యవహారం నడిపిస్తోంది. చాలా మంది ఎన్ కౌంటర్లలో హతమయ్యారు. ఇందులో పార్టీ అగ్రనేతల నుంచి కామన్ మావోయిస్టుల దాకా ఉన్నారు. మే 21న గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో పార్టీ ప్రధానకార్యదర్శి బస్వరాజ్‌తో పాటు 28 మంది చనిపోయారు. ఆపరేషన్ కగార్‌ను స్పీడప్ చేసిన కేంద్రం. పైగా కేంద్రం ఆపరేషన్ కగార్ ను స్పీడప్ చేసింది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల అంతమే పంతంగా ముందుకెళ్తోంది. మొన్నటికి మొన్న కర్రెగుట్టల్ని జల్లెడ పట్టి కథ ముగించారు. ఇంకా కూంబింగ్స్ పెద్ద ఎత్తున సాగుతున్నాయి. గ్రౌండ్ నుంచి హెలికాప్టర్లు ఇలా అన్ని చోట్లా గాలింపు పెరగడంతో మావోయిస్టులకు షెల్టర్ కరువైంది. దీంతో బస్వరాజ్ ఆలోచనలకు తగ్గట్లుగా శాంతిచర్చలను ముందుకు తీసుకెళ్లాలని తాము నిర్ణయించుకున్నామంటోంది మావోయిస్టు పార్టీ. ఆయుధాలు విదలి జనజీవన స్రవంతిలో కలవాలన్న ప్రధాని సూచనతో తాము వెపన్స్ వదిలేయాలని డిసైడ్ చేసుకున్నామంటున్నారు. హోంమంత్రి లేదంటే ఆయన ప్రతినిధి ఎవర్ని నియమించినా చర్చలకు సిద్ధమంటున్నారు. అయితే తమ అభిప్రాయం చెప్పడానికి తమ ఇతర సహచరులు, అలాగే జైళ్లలో ఉన్న మావోయిస్టు నేతలను సంప్రదించి నిర్ణయం ప్రకటిస్తామని, ఇందుకోసం నెల రోజుల టైం ఇవ్వాలన్నారు. ఆ లోపు కూంబింగ్ వద్దు.. బలగాల కాల్పులు వద్దు అని కోరుకుంటున్నారు. చర్చల విషయంలో ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారానైనా తమ అభిప్రాయాలను పంచుకోవడానికి రెడీ అంటున్నారు. సో ఇప్పుడు అసలు గేమ్ షురూ కాబోతోంది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల్ని నామరూపాల్లేకుండా చేయాలని, పూర్తిగా రెడ్ కారిడార్ అన్నదే లేకుండా చేయాలన్న లక్ష్యంతో కేంద్రం ఉంది. అయితే మావోయిస్టులను లొంగిపోయేలా చేయడం, లేదంటే ఎన్ కౌంటర్లలో హతమార్చడం ఈ రెండే టార్గెట్. మధ్యలో చర్చలకు తావు లేదని కేంద్రం అంటోంది. మరి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందన్నది కీలకంగా మారింది. మావోయిస్టుల్లో ఇప్పుడు అగ్రనేతలంతా చాలా వరకు ఎన్ కౌంటర్ అయ్యారు. కొందరే మిగిలారు. అందులో చాలా మంది లొంగిపోవడానికి రెడీగా లేరు. చావో రేవో అంటున్నారు. అటు మరికొందరు కగార్ తో ఏ ఒక్కరు కూడా బతికే పరిస్థితి లేదంటున్నారు. అందుకే ఆయుధాలు వదిలి చర్చలకు ప్రయత్నిద్దామని చెప్పి ఇలా లేఖ రిలీజ్ చేశారా? అసలు ఈ లేఖ నిజమా కాదా అన్నది కూడా మరో డౌట్ గా మారింది. మరిప్పుడు గేమ్ ఎలా మారబోతోంది? జనంలోనే ఉండి పోరాటాలు చేస్తారా? కేంద్ర ప్రభుత్వం అస్సలు ఛాన్స్ ఇవ్వట్లేదు. ఈ మొత్తం ఎపిసోడ్ లో సామాన్యులకు ఇబ్బందులు వస్తున్నాయని, కోవర్టులని, మరొకటని సమస్యలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. దీంతో ఏ ప్రజల కోసమైతే అడవుల బాట పట్టారో ఇప్పుడు జనంలోనే ఉండి ప్రజాపోరాటాలు చేయాలన్న నిర్ణయానికి మావోలు వచ్చారా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ మావోయిస్టులు నిజంగానే తుపాకులు వదిలి జనజీవన స్రవంతిలోకి వస్తే వెనుకబడిన ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందంటున్నారు. నిజానికి కేంద్రం ప్రభుత్వం మావోయిస్టులతో అసలు చర్చలే లేవంటోంది. అయితే లొంగిపోవడం, లేదంటే ఎన్ కౌంటర్ అవడం రెండే ఆప్షన్లు ఇచ్చింది. సో నెల రోజులు కాల్పుల విరమణ కొనసాగుతుందా లేదా అన్నది కూడా పెద్ద డౌటే. తెలంగాణ, ఏపీ, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర ఇలా రెడ్ కారిడార్ ఏరియాల్లో అగ్రనేతలంతా ఒక్కొక్కరుగా వచ్చి డీజీపీలు, ఐజీలు ఇలా పోలీస్ ఆఫీసర్ల ముందు లొంగిపోతున్నారు. ఇటీవలే తెలంగాణలో డీజీపీ ముందు సుజాతక్క సరెండర్ అయ్యారు. మావోలకు బలగాలపై తిరగబడే పరిస్థితి ఉందా? సో కేంద్ర ప్రభుత్వం సిగ్నల్స్ ప్రకారం చూస్తే మావోయిస్టులు సాయుధ పోరాటాన్ని వదులుకోవడమే మార్గంగా కనిపిస్తోంది. బలగాలపై తిరగబడే పరిస్థితి అసలే లేదు. సామాజిక సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా పోరాటాలే చేయడం మార్గం ఉంది. సో ఫైనల్ గా మావోయిస్టు ఉద్యమంలో బిగ్ ట్విస్ట్ వచ్చినట్లైంది. ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ తో కథ మారిపోతోంది. పెద్ద ఎత్తున సరెండర్లు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 600 మంది వరకు మావోయిస్టులు అరెస్ట్ అవడం లేదంటే లొంగిపోవడం జరిగాయి. గత 16 నెలల్లో 1600 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు. సిపిఐ మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ పూర్తి సరెండర్‌కు రెడీ అని ప్రకటించడం వెనుక పెద్ద కారణాలే ఉన్నాయి. ఈ ఏడాది 192 మంది ఎన్ కౌంటర్ అయ్యారు. గత 9 నెలల్లో 210 మంది, గత 15 నెలల్లో 400 మంది హతమయ్యారు. 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ ప్రారంభమైన తర్వాత మావోయిస్టులు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. ఎందుకంటే సైనిక బలగాలు డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లక్ష మంది పారా-మిలిటరీ బలగాలతో హైటెక్ ఆపరేషన్లు చేస్తున్నాయి. దీంతో మావోయిస్టులు ఎక్కడా తలదాచుకోలేపోతున్నారు. వారి జాడను ఈజీగా పసిగట్టేస్తున్నాయి. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో 31 మంది హతం. 2025 మేలో ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. సో ఇప్పుడు కాల్పుల విరమణ, అలాగే చర్చలు అంటూ మావోలు ప్రతిపాదన పెట్టడం వెనుక భారీ వ్యూహమే ఉందంటున్నారు. ఒక నెల రోజులు ఆపరేషన్ కగార్ ఆగితే.. రీ గ్రూప్ అవ్వొచ్చని, బలపడేలా రిక్రూట్ చేసుకోవడం, అడవుల్లో కాకుండా జనంలో కలిసి తిరగడం ఇలాంటి నయా స్ట్రాటజీల కోసం వ్యవహారం నడుపుతున్నారా అన్నది కూడా డౌట్ ఫుల్ గా మారుతోంది. ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం 40 వేల చదరపు కిలోమీటర్ల నుంచి 18 జిల్లాలకు తగ్గింది. అగ్రనాయకత్వం ఎన్ కౌంటర్ అయింది. ఉమ్మడి ఏపీ ఉన్నప్పుడు మావోలతో చర్చలు జరిగాయి. అయితే అవి విఫలమయ్యాయి. ఆ టైంలో మావోయిస్టులు అఫీషియల్ గా రీగ్రూప్ అయ్యారు. దీంతో కేంద్రం చర్చలకు నో అన్న పాలసీతో ఉంది. సో రెడ్ కారిడార్ అంటే ఛత్తీస్‌గడ్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్రలోని అడవి ప్రాంతాల్లో ఇక వైట్ ఫ్లాగ్ ఎగరేయడం ఖాయంగానే కనిపిస్తోంది. ఎండ్‌గేమ్‌కు టైం చాలా దగ్గర పడింది


# నైపుణ్యానిదే భవిత



చాన్నాళ్ల క్రితం 'మీ పిల్లల్ని ఏం చదివిద్దామనుకుంటున్నార'ని తల్లిదండ్రుల్ని అడిగితే వైద్య విద్యనో, సాంకేతిక విద్యనో సమాధానంగా వచ్చేది. 90వ దశకానికల్లా సాంకేతిక విద్యే తారక మంత్రమైంది. పట్టా రావటానికి ముందే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఖాయమయ్యేది మరి. ఇప్పుడంతా తారుమారైంది. సాంకేతిక విద్య కిక్కిరిసి అవకాశాలు అంతంత మాత్రం అయ్యాయి. చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాలగురించి అడగటం మొదలైంది. ప్రస్తుతం కృత్రిమ మేధ(ఏఐ)లో నైపుణ్యం ఏమిటన్నదే ప్రధాన ప్రశ్నగా మారింది. దశాబ్దం క్రితం నైపుణ్యాల విషయంలో మన సాంకేతిక పట్టభద్రులు వెనకబడి ఉన్న మాట వాస్తవమే అయినా ఇప్పుడంతా మారిందని తాజాగా విడుదలైన 'ఇండియా స్కిల్స్ నివేదిక 2025' చెబుతోంది. దాని ప్రకారం 54.8 శాతం మంది పట్టభద్రులు ఉద్యోగార్హులు. చూడటానికి ఇది ఎక్కువేం కాదన్న అభిప్రాయం కలగొచ్చు. కానీ పదేళ్ల క్రితంతో పోలిస్తే ఇది 20 పాయింట్లు అధికం. గతేడాదితో పోల్చినా మూడు పాయింట్లు అధికం. విద్యారంగానికీ, పారిశ్రామిక రంగానికీ అనుసంధానం పెరగటం వల్ల ఇదంతా సాధ్యమైందని ఆ నివేదిక అంటున్నది. ముఖ్యంగాఇంటర్న్‌షిప్‌లు విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాలనిచ్చి వారిని ఉద్యోగాలకుసంసిద్ధం చేస్తున్నాయని చెబుతోంది. కానీ ప్రభుత్వాలు విద్యకు ఇవ్వాల్సినంత ప్రాముఖ్యత ఇస్తున్నాయా? ఫీజు రీయింబర్స్‌మెంటువంటి పథకాలను పకడ్బందీగా అమలు చేసి పేద పిల్లలకు సాంకేతిక విద్య అందుబాటులోకి తెస్తున్నాయా? మన సాంకేతిక విద్యారంగం ప్రపంచ శ్రేణితో పోటీ పడాలంటే మరింత వేగంగా కదలాల్సి ఉంటుంది. అందులో అన్ని వర్గాల భాగస్వామ్యం పెంచాల్సి ఉంది. ఈమధ్యే విడుదలైన నాల్‌స్కేప్ సంస్థ నివేదిక 2028 నాటికి తయారీ రంగ పరిశ్రమలో సాంకేతిక నైపుణ్య లేమి వల్ల ప్రపంచ వ్యాప్తంగా 24 లక్షల ఉద్యోగాలు ఖాళీగా మిగిలిపోతాయని తెలిపింది. దీన్ని సరిదిద్దకపోతే 2030 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక నష్టం తప్పదని హెచ్చరించింది. తయారీ రంగంలో అత్యధిక పరిశ్రమలు ఉద్యోగార్థుల చదువుతోపాటు వారికున్న భిన్న రకాల నైపుణ్యాలేమిటని చూస్తున్నాయి. ముఖ్యంగా ఏఐ ఆధారిత సామర్థ్యాలు, సీఎన్‌సీ ఆపరేషన్స్, ఆటోమేషన్ సిస్టమ్స్ ఇంటెగ్రేషన్, డేటా ఎనలిటిక్స్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీస్, హ్యూమన్%-%మెషీన్ ఇంటర్‌ఫేస్ డిజైన్ వగైరాలకు అపారమైన డిమాండ్ ఏర్పడబోతోంది. సాఫ్ట్‌వేర్ రంగంలో క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్ వగైరాలు అవసరమవుతాయి. సిబ్బందికుండే నైపుణ్యాలే విజయానికి బాటలు వేస్తాయి గనుక ఎంపికలో వాటినే ప్రధానంగా చూస్తామని 94 శాతం సంస్థలంటున్నాయి. అవసరాలకు అనుగుణంగా తగిన నైపుణ్యాలను పెంపొందించుకునే వారికే, ప్రపంచ స్థాయిలో పోటీపడగల వారికే ఏ పరిశ్రమల్లోనైనా ఉద్యోగాలు భద్రంగా ఉంటాయన్నది ఆ నివేదిక సారాంశం. కానీ మన సాంకేతిక విద్య ఈ స్థాయికి చేరుకుందా... విద్యాసంస్థలు ఇందుకనుగుణమైన సాంకేతికతను విద్యార్థులకు సమర్థంగా అందించగలుగుతున్నాయా అనే సందేహాలున్నాయి. మన దేశానికుండే ప్రత్యేకతేమంటే ప్రస్తుతం ఇక్కడ పనిచేయగలిగిన సత్తా గల (15%-%64 యేళ్ల మధ్య) జనాభా 99 కోట్ల 47 లక్షలకు చేరుకుంది. ఇది చైనాకన్నాఅధికం. 2030 వరకూ ఏడాదికి కోటి మందికి పైగా దీనికి జమ అవుతారు. భిన్నరంగాల్లో మెరుపు వేగంతో దూసుకొస్తున్న ఏఐకి సంబంధించిన బహుముఖ నైపుణ్యాలను ఒడిసిపట్టుకోవటంలో వెనకబడితే వీరందరికీ మెరుగైన ఉద్యోగాల కల్పన అసాధ్యమవుతుంది. ఐటీ, ఆరోగ్య రంగం, హరిత ఇంధన రంగం వగైరాల ద్వారా2030 నాటికి ప్రపంచ ఆర్థిక రంగానికి 50,000 కోట్ల డాలర్ల అదనపు సంపద జమవుతుందని అంచనా. ఈ సంపదలో మన వాటా చెప్పుకోదగ్గ స్థాయిలో ఉండాలంటే మెరికల్లాంటి నిపుణుల సైన్యం తయారు కావాలి. సాంకేతిక కళాశాలల తీరుతెన్నుల్నిసంపూర్ణంగా మార్చాలి. నిరుపేద గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి. ఊకదంపుడు ఉపన్యాసాలు కాదు, ప్రభుత్వాలు ఫీజురీయింబర్స్‌మెంట్ వంటివిసక్రమంగా అమలు చేయాలి. అప్పుడే అన్ని వర్గాల పిల్లలూ ఈ అభివృద్ధిలో భాగస్వాములవుతారు.

## విదేశాల్లో హిందూ, ముస్లింల ఐక్యత

# పాలకులకు ఒక పాఠం!



అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాలలో సాగే జాత్యహంకార శక్తుల ఆందోళనలు మన దేశ హిందువులకు ఓ గుణపాఠం. విదేశాల్లో వలస జీవుల పట్ల నిరసన ఆందోళనల పరిణామాల నేపథ్యంలో న్యూయార్క్‌లో హిందూ ముస్లిం ఐక్యత న్యూఢిల్లీకి ఆదర్శం. లండన్‌లో భుజం కలిపిన హిందూ, ముస్లిం, సిక్కు ఐక్యత భారత్‌కి ఆదర్శం.ఈ ఐక్యత మన పాలకులకు సరికొత్త గుణపాఠం కావాలి.. ఈ అంశం ఆధారం చేసుకొని మత సమైక్యతకై ప్రత్యేకంగా కృషి చేద్దాం. కొందరు లోతైన అవగాహనతో శాస్త్రీయ విశ్లేషణలు చేస్తున్నారు. వారు చాలా అభినందనీయ కృషిని సాగిస్తున్నారు. ఈ దేశ మట్టిలో పుట్టి, ఈ మట్టిలో పెరిగి, మట్టిలో కలిసిపోయే మనుషులు కొన్ని శతాబ్దాల క్రితం ముస్లిం మతంలో చేరి అనుసరిస్తున్నారు. అనేక శతాబ్దాల తర్వాత ఆధునిక యుగంలో ముస్లింలపై కక్ష గట్టి 'గో టూ పాకిస్తాన్ లేదా కబరిస్తాన్' అనే దుస్థితిని హిందుత్వ సంస్థలు కల్పిస్తున్నాయి. అది ప్రైవేటు మతతత్వ సంస్థల పని అనుకుంటే రిపబ్లిక్ రాజ్యాంగాన్ని పరిరక్షణ చేసే బాధ్యత గల మోడీ ప్రభుత్వం కూడా చేసేది అంత కంటే భిన్నంగా ఏమి లేదు. ముస్లిం మతం పట్ల పక్షపాతంతో ఎన్ఆర్‌సి చట్టం తేవడం ఓ నిదర్శనం. ముస్లింల పట్ల ప్రత్యేకంగా మోడీ సర్కార్ వెలివేత వైఖరి చేపట్టింది. గో బ్యాక్ ఆసియన్స్, గో బ్యాక్ ఆఫ్రికన్స్, గో బ్యాక్ లాటిన్ అమెరికన్స్ ఇవీ స్థానికుల నినాదాలు.. అమెరికా నుంచి బ్రిటన్ వరకు ఎవరూ ఫలానా ముస్లిం మతస్తులు, ఫలానా హిందూ మతస్తులు, ఫలానా సిక్కు లేదా బౌద్ధ మతస్తులు 'గో బ్యాక్' అనడం లేదు. అదే సమయంలో అమెరికా, బ్రిటన్‌లలో మరో కొత్త పరిణామం కూడా జరుగుతోంది. వలస జీవులు కూడా క్రమంగా ఏకమై 'మీ దేశ ఆర్థిక వ్యవస్థల వృద్ధిలో మా శ్రమశక్తి పాత్ర కూడా వుంది, మమ్మల్ని ఎలా గో బ్యాక్ అంటారని ప్రశ్నిస్తూ రోడ్డెక్కుతున్నారు'. చాలా విచిత్ర విషయం ఏమంటే, లండన్ కౌంటర్ ర్యాలీలో హిందువులు, ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు భుజం కలిపి ప్లకార్డులు ధరించి పాల్గొనడం! అక్కడ మత సామరస్యం, సమైక్యత వెల్లివిరియడం విశేషాల్లో కెల్లా విశేషం! ఉదాహరణకు యూకేలో ఇరవై లక్షల మంది ఇండియన్ ఇమ్మిగ్రెంట్స్, పదిహేను లక్షల మంది పాకి స్తాన్ ఇమ్మి గ్రెంట్స్ భుజం కలిపి తమ భద్రత కోసం ఐక్యం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మరో చేదు నిజం కూడా చెప్పాల్సిన సందర్భమిది. పొట్టచేత పట్టుకొని వెళ్లిన శ్రమజీవులకు ఏ విదేశంలోనైనా కష్టాలు తప్పదు. గల్ఫ్ దేశాలు కూడా అతీతం కాదు. కా నీ యూఎస్, కెనడా, యూకే, ఐర్లాండ్, ఆస్ట్రేలియా వంటి చోట్ల నేటివ్స్‌ని రెచ్చగొట్టి 'వలస జీవులు గో బ్యాక్' ప్రదర్శనలను చేపట్టే జాత్యహంకార సంస్థలు గల్ఫ్ దేశాల్లో లేకపోవడం గమనార్హం! అవన్నీ ముస్లిం దేశాలే! ఆ గల్ఫ్ వెళ్లిన భారతదేశ హిందువులకు స్థానిక ముస్లిం సంస్థల నుండి ఇలాంటి దుస్థితి ఎదురు కాలేదు. మన దేశ హిందువులకు తాజా పరిణామాలు నేర్పే పాఠం ఒకటే! అదే మత సామరస్య త, సమైక్యత అవసరం అనేది. మత భావోద్వేగాలు ఆయా మతావలంబీకుల మనస్సులను ఆవహించిన నిర్దిష్ట సమయాల్లో మత సామర స్యం, సమైక్యతల గూర్చి నూరు బోధనలు చేసినా, వేల ప్ర సంగాలు చేసినా మెదళ్లకు ఎక్కవు. కానీ తమ జీవనాధారాన్ని మత, ప్రాంత, జాతిపర విద్వేషాలు దెబ్బతీసే నిర్దిష్ట సమయాలలో అర్థం చేసుకుంటారు. కీడులో మేలులా నేడు అట్టి సువర్ణావకాశాన్ని చరిత్ర అందించింది. ఈ క్యాచింగ్ పాయింట్‌ని ఆధారం చేసుకొని మన దేశ హిందూమత సోదరీ, సోదరుల మనస్సుల్లో ఓపికగా మత సమైక్యత స్ఫూర్తి నింపి మేల్కొలిపే అవకాశం లభించింది. ఇది లౌకిక, వామపక్ష, విప్లవ, ప్రజాతంత్ర సంస్థలు, శక్తుల బాధ్యత! అవి తమ బాధ్యత నిర్వహిస్తాయని ఆశిద్దాం. అమెరికా, గ్రేట్ బ్రిటన్, ఆస్ట్రేలియా, ఐర్లాండ్ వంటి అతి పెద్ద, చిన్న దేశాల్లోనూ భారతీయులపై దాడి చేసి హత్య చేయడం, కత్తులతో నరకడం, ఆన్ లైన్ రేసిజంలో కూడా భారతీయులను టార్గెట్ చేయడం వంటి ఘటనలు వరుసగా జరుగుతుండాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఈ ఘటనలు కేవలం వ్యక్తిగత దాడులు కాదు, విస్తృతమైన రేసిజం, ఆర్థిక ఒత్తిడి, రాజకీయ వాతావరణం వల్ల జరుగుతున్నాయి. పాశ్చాత్య దేశాల్లో భారతీయులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో, స్థానికుల్లో 'జాబ్స్ దొంగలు' అనే భావన పెరిగింది. పాశ్చాత్య దేశాల్లో ఉద్యోగాలు తగ్గుతున్నాయి, ఇన్‌ఫ్లేషన్ పెరిగింది. భారతీయులు ఐటీ, హెల్త్‌కేర్ రంగాల్లో డామినేట్ చేస్తున్నారు కాబట్టి, అక్కడి స్థానికులు మనల్ని అలా భావిస్తున్నారు. ఈ శత్రుత్వం ప్రభావాలు భయంకరం. భారతీయ విద్యార్థులు, వర్కర్లు భయపడుతున్నారు. 2025లో అమెరి కా, కెనడాలో మనపై దాడులు గత 4 ఏండ్లతో పోలిస్తే ఎక్కువగా నమోదయ్యాయి. యూరప్‌లో ఫార్-రైట్ పార్టీలు శక్తివంతమవుతున్నాయి. ఇవి బలపడే కొద్దీ స్థానికులకు, వలస వచ్చిన వారికి మధ్య ఘర్షణ మరింతగా పెరిగే ప్రభావం ఉంది. వలసపోయిన వారిలో ఐక్యతా బంధాలు పెరగడం ఉమ్మడిగా నిరసనలకు చేపట్టడమే ఈ సమస్యకు పరిష్కారమవుతుంది.

# మృతుల కుటుంబాలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు





**మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్**
**ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లోని పాతకోట తండా గ్రామ పంచాయతీ కి చెందిన 1)సభావత్ బిచ్య ,2) సభావత్ లచ్చి అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది.స్థానిక తండా నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ , మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ప్రగడ సానుభూతి తెలియచేస్తు స్థానిక నాయకుల ద్వారా ట్రస్టు ద్వారా రెండు కుటుంబాలకు 6000 రూపాయలు అందజేశారు.శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవా ఫౌండేషన్ పాతకోట తండా ఆధ్వరంలో 6000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో శ్రీను నాయక్, రమేష్ నాయక్, దస్రు నాయక్, పాండు నాయక్ మల్లేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం

**బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షుడు మ్యాకల రాజేందర్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తిలో ఆచార్యకొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం శ్రీ మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం మరియు బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారుడు తన జీవితాంతం తెలంగాణ కోసమే తప్ప పదవి కోసం కాదు అని నినదించి ఇలాంటి పదవి తీసుకోకుండా తెలంగాణ కోసమే పాటుపడిన మహనీయులు ఆచార్యకొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం శ్రీ మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం మరియు బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మరియు బీసీ సభ్యులను కమిటీ అధ్యక్షులు మేకల రాజేందర్, పుర మాజీ చైర్మన్, బిసి సబ్ ప్లాన్ సాధన కమిటీ ముఖ్య సలహాదారు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్ పద్మశాలి సంఘం కార్యదర్శి మాకం రమేష్, కోశాధికారి గంజి ప్రసాద్, నాయకులు మధు, అమరేందర్, రమేష్ చారి, గంగాధర్ చారి, బాబీ దేవ్, శ్రీకాంత్ ,శ్రీనివాసులు బోజిరెడ్డి, పాండు, జంగయ్య గోవర్దన్, వెంకటేష్ శ్రీను శ్రీకాంత్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నివారణకు 25 వేలు విరాళం అందజేత

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండల కేంద్రంలో కోతుల బెడద నివారణ కోసం సింగల్ విండో డైరెక్టర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్ 25 వేల రూపాయలు విరాళం అందజేశారు. మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగిన కోతల బెడద నివారణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు కోతల బెడద ద్వారా చిరు వ్యాపారులు చాలా నష్టపోతున్నారని వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై యువకులతో చర్చించారు. ఈ సందర్భంగా యువకులు ఆయనని సహాయం కోరగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ వ్యక్తి గతంగా 25 వేల రూపాయలను కమిటీ అధ్యక్షుడు ఎర్ర శ్రీను కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మట్ట వెంకటయ్య గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ప్రజలకుబతుకమ్మశుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్



**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి)** నాగర్ కర్నూలు జిల్లా ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్ ఈ సందర్భంగా పూల పండుగ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక అని బతుకమ్మ పండుగ స్త్రీశక్తిని ప్రతిబింబించే వేడుక అన్నారు.కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో బతుకమ్మ జరుపుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్ ఆకాంక్ష బతుకమ్మ నిమజ్జనంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి అని కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్ సూచన తో ఐకమత్యం, సోదరభావంతో బతుకమ్మ పండుగ దిగ్విజయంగా జరుపుకోవాలని పిలుపు ఇచ్చారు.

## తలకొండపల్లి మండల ప్రజలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా, సాంప్రదాయ సౌందర్యానికి ప్రతి రూపంగా, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా జరుపుకునే ఎంగిలి పూల పండుగ బతుకమ్మ సందర్భంగా తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మండల ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. మన తల్లులు, అక్కాచెల్లెళ్లు భక్తి శ్రద్దలతో అలంకరించే బతుకమ్మలు కేవలం పూల సమాహారమే కాదు. అవి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సామూహిక జీవన సౌందర్యానికి సజీవ రూపమని పేర్కొన్నారు. బతుకమ్మ పూలతో ప్రకృతిని ఆరాధించడం, గౌరమ్మను సత్కరించడం, సోదరీమణులు కలసి పాడుతూ, ఆడుతూ జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి ప్రత్యేకతను ప్రతిబింబిస్తాయన్నారు. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ప్రత్యేకమైన ఔషధ గుణాలు ఉంటాయని.తిరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మ అని కొనియాడారు. ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటిని సంతోషాలతో నింపాలని, మన తెలంగాణ తల్లికి మరింత కీర్తి చేకూర్చాలని డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో మమ్మద్ ఆనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రేణు రెడ్డి, మిన్నాల డేవిడ్, మాజీ వార్డ్ సభ్యులు ముకురాల నరేందర్ గౌడ్, మట్ట అంజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్, శెట్టి రాజశేఖర్, మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి, ఏదుల మచ్చేందర్, సయ్యద్ రఫిక్, వరుణ్ రాజ్ గౌడ్, శ్యామల రాహుల్, నవీన్ గౌడ్, కోళ్ల సురేష్, పవన్, అప్సర్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అమావాస్య సందర్భంగా గంగాపురంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, డిసిసి అధికారి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదపడతాయని సన్మార్గంతో ముందుకు సాగే వారు ఆనందమయ జీవితాన్ని పొందుతారని పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని కోరారు.

## నియోజకవర్గ ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక, మన ఆడబిడ్డల ఆత్మగౌరవానికి అద్దం పట్టే బతుకమ్మ పండుగ అన్నారు.తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూల వేడుకను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతునీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన చౌటి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా కుటుంబానికి 3000 వేల రూపాయలు అత్తనా పాండయ్య 1000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ గ్రామ నాయకులు అతేన్న పాండు, చౌటి బలమైసయ్య, చౌటి విజయకుమార్, చౌటి లక్ష్మయ్య, చౌటి రవి అయ్యవారిపల్లి నరసింహ, చౌటి రమేష్, శివగాళ్ల నరేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వృద్ధులకు నిత్యవసర సరుకులు వితరణం




**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం,బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు, అలంపూర్ మాజీ శాసనసభ్యుడు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా సేవ పక్షం 2025 కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని చాముండేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉచితంగా ఒక నెలకు సరిపడే కిరాణా సామాగ్రి పంపిణీ చేపట్టారు.మహబూబ్ నగర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, కొత్తకోట మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొమ్ము భరత్ భూషణ్ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వృద్ధాశ్రమం నిర్వాహకురాలు వెంకటేశ్వరమ్మ, వృద్ధాశ్రమంలోని వృద్ధుల తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వృద్ధాశ్రమం నడపడానికి అందుతున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి యువమోర్చా నాయకుడు రాము, కొత్తకోట యువమోర్చా నాయకుడు కిట్టు తదితరులు పాల్గొన్నారు.

http://www.agnidharanews.com
అగ్నిధార

# ప్రజలకున్యాయం కోసం పోరాడేదే ఎర్రజెండా

## – రమేశ్




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** అణగారిన ప్రజలకు న్యాయం కోసం పోరాడేదే ఎర్రజెండా అని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. ఆదివారం పంజాబ్ రాష్ట్రం చండీగర్లో ఈరోజుసిపిఐ 25వ జాతీయ మహాసభల ప్రారంభం సందర్భంగా వనపర్తి సిపిఐ ఆఫీస్ వద్ద సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ సమావేశం నిర్వహించారు. సంఘీభావం తెలుపుతూ ఆఫీస్ వద్ద అరుణ పతాకాన్ని జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో సిపిఐ కి వందేళ్ళ పోరాట చరిత్ర ఉందని, మరే పార్టీకి లేదన్నారు. స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ సాధన పోరాటంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు. దున్నేవాడికి భూమి, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ, న్యాయమైన కూలి రైతుకు గిట్టుబాటు ధర నిరుద్యోగులకు ఉద్యోగం ఉపాధి కోసం పోరాడుతూ పేదల గొంతుకగా పనిచేస్తోందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలోపేదల కోసం చేసిందేమి లేకపోగా వారి హక్కులను హరించిందన్నారు.లేబర్ కోడ్లు తెచ్చి కార్మికులను, నల్ల సాగు చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బందులు పాలు చేసిందన్నారు. ఇప్పుడు రైతులకు యూరియా ఇవ్వకుండా వేధిస్తోందన్నారు. పేదరికం నిరుద్యోగంతో ప్రజలు అల్లాడుతుంటే గుడుల పేరుతో మతం పేరుతో రాజకీయం చేస్తోందని ప్రజలు సంఘటితమై తిప్పి కొట్టాలన్నారు. వందేళ్ళపోరాట చరిత్ర కలిగిన సిపిఐ బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతోందని ప్రజలు కలిసి రావాలని కోరారు.సిపిఐ 25వ జాతీయ మహాసభల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులపై పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ కృష్ణవేణి గోపాలకృష్ణ జయమ్మ చిన్న కుర్మయ్య లక్ష్మీనారాయణ, శివ,వంశీ శిరీష శ్రీదేవి భూమిక, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవలకు అరుదైన పురస్కారం

**నిఫా 2025 రాష్ట్రీయ అవార్డుతో పాటు 10 వేలు బహుమతి అందుకున్న చందనగిరి ప్రమీల**



**అగ్ని ధార న్యూస్, (న్యూఢిల్లీ):** పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్ ,సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు టీచర్ చందనగిరి ప్రమీల నిస్వార్థ సేవలకు అరుదైన పురస్కారం దక్కింది. ఈ మేరకు ఆదివారం దేశ రాజధాని న్యూఢిల్లీ భారత్ మండపంలో నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ యాక్టివిట్స్ ఫౌండర్ ప్రెసిడెంట్, చైర్మన్ ప్రితిపాల్ సింగ్ పన్ను, ఉత్తర ప్రదేశ్ అధ్యక్షులు దిలీప్ కుమార్,అమిత్ గుప్తా ల చేతుల మీదుగా ఆమె నిఫా 2025 రాష్ట్ర అవార్డుతో పాటు పదివేల రూపాయలు బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిఫా సంస్థ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో దేశంలో యువజన, కళా సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలందించిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు ఇస్తుందన్నారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలందించిన 48 మందిని ఎంపిక చేసామని, అందులో తెలంగాణ నుండి చందనగిరి ప్రమీల నగేష్ అంకితభావం, ఆదర్శప్రాయమైన సేవ, సమాజానికి విలువైన సహకారం, అవిశ్రాంత కృషి పట్ల ఈ అవార్డు దక్కిందన్నారు. నిఫా 25వ రజతోత్సవ వేడుకల్లో భాగంగా చందనగిరి ప్రమీలను సత్కరించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత ప్రమీల మాట్లాడుతూ ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, తన శక్తివంచన మేరకు సామాజిక సేవలో ముందు ఉంటానని తెలిపారు. తన వెంట ఎల్లప్పుడూ ఉంటూ ప్రతి విషయంలో ప్రోత్సహిస్తున్న తన భర్త దుర్గం నగేష్ కు, అవార్డు ఎంపికకు కృషి చేసిన సామాజిక సేవకులు యాదవరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓపీఎస్ ను పునరుద్ధరించాలి

## సీపీఎస్ ఉద్యోగులారా ఏకం కండి

## – సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండిడ్:** మహబూబ్నగర్ జిల్లా పట్టణ కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలోని శివం కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ పాత పెన్షన్ కోసం పాలమూరు ఉద్యోగ ఉపాధ్యాయుల పోరుబాట సభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు కోటకొండ పవన్, నరేందర్ రావు,శ్రవణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ, గత దశాబ్ద కాల పోరాటంగా సిపీఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నామని, ఇక మిగిలింది సర్వీస్ పెన్షన్ యె అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో లో ప్రకటించినట్లు సిపీఎస్.ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలన్నారు.మన పాలమూరు జిల్లాలో 2024 జూలై లో రిటైర్ అయిన వెంకటయ్య గౌడ్ పంచాయతి కార్యదర్శి కి నేటి వరకు కూడా నయా పైసా పెన్షన్ పొందకపోవడం శోచనీయమన్నార చాలా దౌర్భాగ్య పరిస్థితి. ఇటీవల కేంద్రం యూ.పి. ఎస్స ప్రకటించడం ద్వారా, రెండు దశాబ్దాల తర్వాత ఎన్. పి.యెస్ నిష్ప్రయోజనమైనదని బహిరంగంగా, అంగీకరించినట్లయిందన్నారు. ఉద్యోగికి కంట్రిబ్యూషన్ తో సంబంధం లేకుండా ఒపీఎస్ ను పునరుద్దరించాలన్నారు.ఈ యూ. పి.యెస్ విధానం ద్వారా ఇప్పటికి ఎన్. పి.యెస్ ట్రస్ట్ ద్వారా షేర్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టిన 10.53 లక్షల కోట్లకు మరింతగా కంట్రిబ్యూషన్ ను పెంచి ప్రవేటు పెట్టుబడిదారులకు అప్పజెప్పడమే అని అన్నారు.2004 నుండి అమల్లోకి తెచ్చిన పి.ఎఫ్ ఆర్ డి ఏ బిల్లు 2013 సెప్టెంబర్ లో పార్లమెంట్ లో పాస్ చేయించరన్నారు.అప్పటి వరకు జమైన మొత్తం నిధి అంతా ఇష్టా రాజ్యంగా షేర్ మార్కెట్ లోకి పెట్టుబడులుగా వెళ్లాయన్నారు.ఎన్. పి.యెస్ పై నిరసనలు వెల్లువెత్తటంతో, కావాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు మార్చుకోవచ్చని అంటూనే ఇన్నాళ్ళు ఎన్. పి.యెస్ లో జమకాబడిన మొత్తాలను కేంద్రం ఇవ్వదని ఒపీఎస్ ను పునరుద్ధరించిన రాష్ట్రాలకు స్పష్టం చేయడం ,రాష్ట్ర ఉద్యోగుల పై రాష్ట్రాల అధికార స్వేచ్ఛ హరించడమేన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ మాట్లాడుతూ సిపీఎస్ ఉద్యోగులు ఏకం కావాలని,ఐక్య పోరాటం కు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా కమిటీ అధ్యక్షుడిగా కె.యం.చంద్రకాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి ని ఎన్నుకొన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు కె.యం.చంద్రకాంత్ మాట్లాడుతూ సిపియస్ అంతమే మొదటి లక్ష్యంగా పోరాడతామని అన్నారు.ఈ సమావేశంలో జెఎసి చైర్మన్ రాజు రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ అంతమయ్యే వరకు జేఏసీ సిపీఎస్ సంఘానికి ఎల్లవేళల తోడు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కీ.శే.కామర్తి రాజశేఖర్ కి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో జేఏసీ సెక్రటరీ విజయ్ కుమార్ జనరల్ రాష్ట్ర ఐటీ సెల్ గడ్డం వెంకటేష్, రాష్ట్ర నాయకులు విజయ్ శ్రవణ్ మల్లేష్, ఖాదర్, విజయ్ లక్ష్మయ్య మురళి ఆంజనేయులు గోపాల్ మురహరి నాథ్,రాఘువేంద్ర అమరెందర్ మద్దిలేటి నాగరాజు భాస్కర్ రెడ్డి ,సాయి చందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## నిజాయితీకి నిరాడంబరానికి ప్రతీక మన కొండ బాబు జి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ బాపూజీ నిజాయితీ, నిరాడంబరతకు ప్రతీకగా నిలిచారని, తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని కూడా వదిలేసి పోరాటం చేసిన తొలి యోధుడని తెలిపారు. ఆయన వృద్ధాప్యంలో కూడా ఢిల్లీలో దీక్ష చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజాచారి, మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాంకృష్ణ, బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల రాష్ట్ర నాయకులు, ప్రజాగాయకులు, న్యాయ వాదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే. శివసేనారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగిన 11వ అంతర్జిల్లా సీనియర్ మెన్స్ ఉమెన్స్ సెపక్ తాక్రా చాంపియన్షిప్ ప్రారంభోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు అర్పించి, క్రీడాజ్యోతి వెలిగించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.శివసేనారెడ్డి మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం రూ.800 కోట్లు కేటాయించిందని, వనపర్తిలో 57 కోట్లతో స్పోర్ట్స్ స్కూల్, త్వరలో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ స్థాయిలో మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి విద్యాకేంద్రం మాత్రమే కాక క్రీడలకు కూడా నిలయమని, క్రీడాకారులు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. సెపక్ తాక్రా క్రీడల్లో రాణించి ఉద్యోగం పొందిన నవతను అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా క్రీడాధికారి సుధీర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## తేజస్విని జన్మదినం సందర్భంగా డయాలసిస్ పేషెంట్లకు బియ్యం పంపిణీ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మాజీ కార్పొరేటర్ న్యాయవాది పెద్దల్లి తేజస్వి జన్మదిన పురస్కరించుకొని జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని డయాలసిస్ పేషెంట్లకు బియ్యం పంపిణీ చేయడం జరిగింది, తర్వాత విటల్ నగర్ లోని అమ్మపరివార్ఆశ్రమంలో అనాథలకు అన్నదానం చేయడం జరిగింది, ఈ సందర్భంగాతేజస్వి ప్రకాష్ మాట్లాడుతూ... సమాజంలో పేద ప్రజలకు ఆపదలో ఉన్న వారికి అన్ని వర్గాల వారు, తమ శుభకార్యముల సందర్భంగా సహాయాన్ని అందించి మానవత్వం చాటుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మద్దెల రాజేష్ యాసల శేఖర్ మంతెన నగేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## టీచర్స్ ఎక్సైన్సీ అవార్డుకు ఎంపికైన చిట్యాల సాహిత్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** నేషనల్ టీచర్స్ ఎలక్షన్ అవార్డుకు ఎంపికైన గోదావరిఖనికి చెందినప్రైవేటు ఉపాధ్యాయుడు చిట్యాల సాహిత్ కుమార్ టి పి టి ఎఫ్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి .ఈనెల 25 తేదీన హైదరాబాద్ లకిడికపూల్ లో నిర్వహించే కార్యక్రమంలో శారద ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు అవార్డును ప్రధానం చేయనున్నారు అవార్డు ఎంపిక పట్ల తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మూర్తి కార్పొరేషన్ అధ్యక్షులు అంబాల సమ్మయ్య సంతోష్ బాబు చంద్రమోహన్ బాలరాజు కెవిఆర్ పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

http://www.agnidharanews.com అగ్నిధార నిజాల నిప్పు కణిక

# శక్తి సహితమే శివం - శక్తి రహితమే శవం

**ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం**

**ప్రశాంత్ నగర్ బస్తీలో కన్నుల పండువగా విజయదశమి ఉత్సవం**



**శేరిలింగంపల్లి :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ డిబి రావు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబంవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు. 1)కుటుంబ విలువలు కాపాడాలి. 2)స్వదేశీ వస్తువులను వాడాలి. 3)పర్యావరణ పరిరక్షణ. 4)పౌర విధులకు కట్టుబడటం. 5) సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెయింట్ జార్జ్ ఆర్థోడాక్స్ చర్చి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల, చింతల్‌లోని సెయింట్ జార్జ్ ఆర్థోడాక్స్ చర్చి తన 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ జూబ్లీ వేడుకల్లో భాగంగా సమాజ శ్రేయస్సును ప్రోత్సహించే ఉద్దేశంతో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌తో కలిసి ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. సుమారు 150 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో ఆరోగ్య పరీక్షలైన ఎత్తు, బరువు, బీఎంఐ, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, హిమోగ్లోబిన్, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, దంత పరీక్షలు, ఈసీజీ వంటి అనేక రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అంతేకాకుండా వైద్యులు ఉచిత వైద్య సలహాలు, సూచనలు ఇవ్వడమే కాకుండా ఉచిత మందులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి కూడా భారీగా స్పందన లభించింది. అనేకమంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమయ్యారు.

ఈ కార్యక్రమం చర్చి గత 25 సంవత్సరాలుగా సమాజానికి అందిస్తున్న సేవలను, నిబద్ధతను తెలియజేస్తుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చర్చి కమిటీ సభ్యులు తెలిపారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సమాజానికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని పేర్కొంది. ఈ కార్యక్రమం ద్వార సమాజంలో సమిష్టి స్ఫూర్తిని, ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహనను పెంపొందించేందుకు దోహదపడిందన్నారు.

# నిలిచిపోనున్న బొగ్గు ఉత్పత్తి?



**మంచిర్యాల :** సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా శ్రీరాంపూర్ ఓసీపీ తీవ్ర సంక్షోభంలోకి వెళ్లనుంది. నెల రోజుల నుంచే మట్టి తవ్వకాలు, రవాణా(ఓవర్ బర్డెన్) పనులను సీఆర్ఆర్ సంస్థ నిలిపివేసింది. ఇదే ఓసీపీలో ఓవర్ బర్డెన్ పనులు చేసే మరో సంస్థ జీవీఆర్ కూడా పని చేయలేమంటూ నెల రోజుల ముందే సంస్థకు, పని చేసే కార్మికులకు నోటీసులు ఇచ్చింది. దీంతో అక్టోబర్ 1వ తేదీ నుంచి ఓసీపీలో రెండు కాంటాక్ట్ సంస్థలు మట్టి తవ్వకాలు చేసే పరిస్థితి కనిపించడం లేదు. రెండు సంస్థలు చేతులెత్తేయడంతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం నెలకున్నది. దీంతో అధికారులు మరో టెండర్‌కు డీపీఆర్ పూర్తి చేసి సింగరేణి యాజమాన్యానికి పంపించారు. ఆగమేఘాల మీద టెండర్ ప్రాసెస్ పూర్తి చేసి, అగ్రిమెంట్ చేసుకొని పనులు ప్రారంభించడానికి కనీసం నాలుగు నెలల సమయం పట్టనుంది. ఓసీపీలో ఇలా పూర్తిస్థాయి సంక్షోభం రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**తొలిసారి దెబ్బకొట్టిన రెండు టెండర్ల విధానం**

సింగరేణి వ్యాప్తంగా బొగ్గు దాదాపు 80 శాతం ఓసీపీల నుంచే వస్తున్నది. ఇందులో కాంటాక్ట్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాయి. ఇలా ఓసీపీల్లో మట్టి తవ్వకాలు, రవాణా చేసేందుకు గతంలో ఒకే కాంటాక్ట్ సంస్థకు టెండర్ అప్పగించే వారు. ఒకవేళ ఆ ఒక్క సంస్థ పని చేయని పరిస్థితుల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండేందుకు యాజమాన్యం ప్రత్యామ్నాయంగా రెండు టెండర్ల విధానాన్ని అమలు చేస్తూ వస్తున్నది. దీంతో ఒక్కో ఓసీపీలో రెండేసి సంస్థలకు ఈ బాధ్యతలు అప్పగిస్తున్నారు. అంటే సింగరేణి వ్యాప్తంగా 20 ఓసీపీల్లో 40 కాంటాక్ట్ సంస్థలు మట్టి తవ్వకాలు, రవాణా చేస్తున్నాయి. దీంతో ఒక సంస్థ పనులు ఆపేసినా, రెండో సంస్థ ఆ పనులు చేస్తున్నది. శ్రీరాంపూర్ ఓసీపీలో తొలిసారి రెండు కాంటాక్ట్ సంస్థలు పని చేయలేమని చేతులు ఎత్తేయడంతో సంస్థకు తీవ్రమైన నష్టం వాటిల్లనుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తుతాయని యాజమాన్యం గ్రహించపోవడం, అనుభవం లేని సంస్థలకు టెండర్లు అప్పగించడం, మట్టి తవ్వకాలు, బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తక్కువకు కోట్ చేయడంతోనే ఇబ్బందులు**

శ్రీరాంపూర్ ఓసీపీలో 722.75 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు, రవాణా చేసేందుకు టెండర్ పిలిచారు. ఇందుకు రూ.332 కోట్లకు సీఆర్ఆర్ సంస్థతో అగ్రిమెంట్ చేసుకున్నారు. టెండర్ సమయంలో సింగరేణి యాజమాన్యం క్యూబిక్ మీటర్‌కు రూ.53 ధర ఆఫర్ చేయగా, సీఆర్ఆర్ సంస్థ మైనస్ కోడ్ చేస్తూ రూ.43కే క్యూబిక్ మీటర్ తవ్వేందుకని టెండర్ దక్కించుకుంది. గడిచిన ఐదు నెలల్లో సీఆర్ఆర్ సంస్థ 80 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలకు కేవలం 51 లక్షలు క్యూబిక్ మీటర్ల(63శాతమే) మట్టి తవ్వింది. టార్గెట్ చేరుకోకపోవడం, పనులు భారంగా మారడంతో దాదాపు రూ.40 కోట్లు నష్టపోయామని, ఇక మేము పనులు కొనసాగించలేమని ఆగస్టు 24వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో పనులు నిలిపివేసింది. జీవీఆర్ సంస్థ మూడేండ్ల కాలపరిమితికి 496 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు, రవాణాకు సంస్థ ఆఫర్ చేసిన రేట్ రూ.49కి మైనస్ టెండర్ రూ.41లకు వేసి టెండర్ దక్కించుకున్నది. దీంతో ఏడాది కాలంగా నష్టాల్లోనే నెట్టుకొస్తున్నామని, అక్టోబర్ నుంచి పనులు చేయలేమంటూ యాజమాన్యంతో పాటు కార్మికులకు నోటీసులు జారీ చేసింది. ఈ రెండు సంస్థలకు గతంలో బొగ్గు పరిశ్రమల్లో పని చేసిన అనుభవం లేదు. తక్కువకు టెండర్ కోట్ చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శ్రీరాంపూర్ ఓసీపీలో రోజు 20 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు, 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి. ప్రస్తుతం రెండు సంస్థలు చేతులు ఎత్తేయడంతో యాజమాన్యమే ఆ పనులు చేపట్టాల్సిన దుస్థితి నెలకొన్నది. సింగరేణి సంస్థకు కేవలం బొగ్గు తీసి రవాణా చేసే సామగ్రి, మ్యాన్ పవర్ మాత్రమే ఉండడంతో ఎంత కష్టపడినా రోజుకు రెండు వేల టన్నుల నుంచి మూడు వేల టన్నుల బొగ్గు మాత్రమే తీయగలరు. అంటే ప్రతి రోజు 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి తక్కువ అవుతుంది. ఇలా నెల రోజులకు దాదాపు రూ.100 కోట్ల విలువైన బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడనున్నది. మూడో టెండర్ దక్కించుకొని కాంట్రాక్ట్ సంస్థ పనులు చేపట్టడానికి నాలుగు నుంచి ఐదు నెలలు పట్టొచ్చు. ఆ కాలానికి దాదాపు రూ.400 కోట్ల నుంచి రూ.500 కోట్ల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉంది. బొగ్గు ఉత్పత్తి తగ్గడంతోపాటు ఓసీపీలో పని చేస్తున్న సింగరేణి పర్మినెంట్ ఉద్యోగులు 800 మందిపై అదనపు పని ఒత్తిడి పడనుంది. ఇక ఆ పనులు చేయడం సాధ్యం కాని పరిస్థితుల్లో ఈ 800 మందికి పని లేకుండా పోయే అవకాశాలు లేకపోలేదు.

**కాంట్రాక్ట్ సంస్థలతో చర్చలు**

శ్రీరాంపూర్ ఓసీపీలో పనులు చేస్తున్న రెండు కాంటాక్ట్ సంస్థలు పనులు ఆపేయకుండా సింగరేణి యాజమాన్యం కొన్ని రోజులుగా చర్చలు జరుపుతున్నది. మూడో టెండర్ ఫైనల్ అయ్యే వరకైనా నాలుగైదు నెలలపాటు పనులు కొనసాగించాలని కోరుతున్నట్లు తెలిసింది. దానికి సదరు సంస్థలు అంగీకరించడం లేదని సమాచారం. మట్టి రవాణా చేసే వాహనాల డీజిల్ సింగరేణి సంస్థ భరిస్తే, పనులు చేసేందుకు కాంటాక్ట్ సంస్థలకు సానుకూలత తెలిపాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు రోజు వారి లక్ష్యం మేరకు మట్టి తవ్వకాలు చేయని పక్షంలో ఫెనాల్టీ విధించి, బిల్లుల నుంచి కట్ చేస్తున్నారని అలా చేయొద్దని పట్టుపడుతున్నట్లు తెలిసింది. అలా చేస్తే మిగిలిన ఓసీపీల్లోని కాంట్రాక్ట్ సంస్థలు డీజిల్ బిల్లులు సంస్థనే భరించాలని ఒత్తిడి తెచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ ఇచ్చి అక్కడ ఇవ్వకపోతే కోర్టుకు పోవచ్చు. అప్పుడు మొదటికే మోసం వస్తుందని యాజమాన్యం భావిస్తున్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా ముందుకు వెళ్తారు. ఓసీపీలో ఉత్పత్తయ్యే బొగ్గుపైనే ఆధారపడిన ఎస్టీపీపీ వంటి సంస్థల పరిస్థితి ఏంటి? ఈ సంక్షోభాన్ని ఎలా పూరిస్తారన్నది వేచి చూడాలి.

**కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెండింగ్**

గత నెల 24వ తేదీ నుంచే మట్టి తవ్వకాలు, రవాణాను నిలిపివేసిన సీఆర్ఆర్ సంస్థ నాలుగు నెలలుగా 600 మంది కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదు. సుమారు రూ.5 కోట్లు కార్మికులకు వేతనాల రూపంలో చెల్లించాలి. దీని కోసం కొంత కాలంగా కార్మికులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం శ్రీరాంపూర్ ఓసీపీపై దాదాపు 12 గంటలపాటు ధర్నా చేశారు. బొగ్గు రవాణా వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, సింగరేణి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సోమవారం వేతనాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. సీఆర్ఆర్ సంస్థ జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి బిల్లులు పెట్టలేదని సింగరేణి అధికారులు అంటున్నారు. కార్మికులకు వేతనాలు ఇచ్చినట్లు జూన్ నెల నుంచి బిల్లులు పెట్టలేదని, అవి పెడితేనే బిల్లులు మంజూరు అవుతాయని చెబుతున్నారు. ఇప్పటికే మట్టితవ్వకాలపై చేతులెత్తేసిన సదరు సంస్థ.. పెనాల్టీల రూపంలో జరిగిన నష్టాన్ని పూడ్చుకునేందుకు కోర్టుకు వెళ్లేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిసింది. ఇలాంటి పరిస్థితుల్లో బిల్లులు రాకుండా కార్మికులకు వేతనాలు చెల్లించడం ప్రశ్నార్థకంగా మారింది.

## గణేష్ నగర్ లో ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** ఎంగిలిపూల బతుకమ్మతో స్టార్ట్ అయిన బతుకమ్మలు వీరక్కపూల తోటి రంగురంగుల పూల తోటి బతుకమ్మను పేర్చి ఒక గుంపుగా ఏర్పడి కుల మతాలకు అతీతంగా బతకమ్మ పాటలు పాడుకుంటూ ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవడం జరిగింది. అనంతరం ఆవుల రాజేష్ యాదవ్ మాట్లాడుతూ... బతుకమ్మ యొక్క విశిష్టతను ఆడపడుచులకు వివరించి శుభాకాంక్షలు తెలియజేశారు వివిధ డివిజన్లో ఉన్నటువంటి సోదరీ సోదరీమణులకు విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయురాలకు కాలనీ లోని ఆడపడుచులందరికీ జిల్లాలోని ఆడపడుచులందరికీ ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పలు డివిజన్లో ఆడపడుచులు పాల్గొన్నారు ఎంగిలిపూల బతుకమ్మను ప్రారంభించిన కమిటీ అధ్యక్షులు సురేందర్ కమిటీ సభ్యులు ఆవుల రాజేష్ యాదవ్ కిరణ్ కుమార్ మేకల లింగయ్య బీర్క సంపత్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షులు గా నియమితులైన తోట రాజ్ కుమార్ ను ఆదివారం శాలపల్లి గ్రామంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు కొలిపాక శంకర్, పల్లె నారాయణ, మాటేటి కుమార్, ఎలబోయిన రామ్మూర్తి, అనేవేన దేవేందర్, మట్ట శంకర్, బొడ్డుపెల్లి సదయ్య, నాగేష్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని సిద్ది పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల శాల పల్లె క్రాస్ రోడ్ వద్ద ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. 1952లో ఆసిఫాబాద్ నుండి శాసనసభకు ఎన్నికై 1971 వరకు ప్రాతినిధ్య వహించారన్నారు. తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని తృణప్రాయంగా త్యాగం చేసిన నికార్సైన తెలంగాణ రాజకీయవాది అని పేర్కొన్నారు. చేనేత రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు కొలిపాక శంకర్, పల్లె నారాయణ, మాటేటి కుమార్, ఎలబోయిన రామ్మూర్తి, అనేవేన దేవేందర్, మట్ట శంకర్, బొడ్డుపెల్లి సదయ్య, నాగేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రతీకలుగా నిలవాలి విద్యార్థులు ఎస్ఐ ప్రణయ్



**షాద్ నగర్:** విద్యార్థులు చదువు తోపాటు ప్రతిభకు ప్రతీకలుగా నిలవాలని షాద్ నగర్ ఎస్ఐ ప్రణయ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని యూనిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లాస్థాయి కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ప్రణయ్ హాజరై విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కుంగ్ ఫు కరాటే ఆత్మరక్షణ తోపాటు శారీరక ధారుడ్యం, మానసిక ఎదుగుదలకు, సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నేటి ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మరక్షణ కోసం విద్యార్థినులకు కరాటే లాంటివి ఎంతగానో దోహదపడుతాయని వివరించారు. అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణతో క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ మాస్టర్, అహ్మద్ ఖాన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# అమెరికాకు తిరిగి వచ్చేయండి

హెచ్-1బీ వీసా విషయంలో ట్రంప్ తాజా నిర్ణయంతో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. మైక్రోసాఫ్ట్ మెటా వంటి ప్రధాన ఐటీ సంస్థలు తమ ఉద్యోగులకు కీలక అడ్వైజరీ జారీ చేశాయి. %ు-1బీ% వీసాదారులందరూ కనీసం 14 రోజుల పాటూ అమెరికాను విడిచి వెళ్లొద్దని సూచించాయి. ప్రస్తుతం అమెరికా వెలుపల ఉన్న ఉద్యోగులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు రావాలని ఆదేశించాయి. అమెరికాలో తమ భవిష్యత్తు కోసం విదేశీ ఉద్యోగులు ఈ ఆదేశాలను పాటించాలని కోరాయి. ఈ మేరకు ఉద్యోగులకు ఆయా సంస్థలు అంతర్గత మెయిల్స్ పంపినట్లు తెలిసింది. హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు 24 గంటల్లోపు అంటే సెప్టెంబర్ 21 లోపు ఆలస్యం చేయకుండా అమెరికాకు తిరిగి వచ్చేయాలని మెటా, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఆదేశించాయి. అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ నిర్ణయంతో అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను




నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లింపులకు కంపెనీలు సిద్ధంగా లేనట్లయితే వర్క్ వీసాపై వెళ్లేవారు ఇంటి ముఖం పట్టాల్సిందే. దీని ప్రభావం భారతీయ వృత్తి నిపుణులు, నైపుణ్యం కలిగిన చైనా కార్మికులపై ఆధారపడే టెక్ రంగంపై అధికంగా ఉండనుంది. అదేవిధంగా అగ్రరాజ్యంలో మాస్టర్స్ ప్రోగ్రామ్ చేయాలను కునే భారతీయుల ఆశలు ఆవిరయ్యే ప్రమాదం ఉన్నది. అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు టెక్ కంపెనీలకు ట్రంప్ నిర్ణయం పెద్ద దెబ్బే అని చెప్పాలి. ఎందుకంటే.. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్-1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ రెండోస్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్-1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్-1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్-1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

## బంగారం ధర పెరిగినా.. డిమాండ్ తగ్గదు!



భారతీయులకు బంగారంపై మక్కువ కొంత ఎక్కువే. ఈ కారణంగానే పెళ్లిళ్లకు, పండుగలకు గోల్డ్ కొనేస్తూ ఉంటారు. దీంతో ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం వినియోగదారులలో ఒకటిగా అవతరించింది. భారతీయ కుటుంబాలు సుమారు 24,000 టన్నుల బంగారాన్ని కలిగి ఉన్నట్లు అంచనా. ఇది ప్రపంచ కేంద్ర బ్యాంకుల మొత్తం బంగారం నిల్వల కంటే ఎక్కువ. అయితే ప్రస్తుతం ధరలు భారీగా పెరిగాయి?. రాబోయి దసరా, దీపావళి సమయంలో పసిడి కొనుగోళ్లు ఎలా ఉండబోతున్నాయనే విషయాన్ని నిపుణులు అంచనా వేశారు. భారతదేశంలో పండుగ సీజన్ మొదలైంది. బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ప్రస్తుతం ఇండియన్ మార్కెట్లో ఒక గ్రామ్ 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 11,000 దాటింది. కాగా గత సంవత్సరం ఇదే సమయంలో.. బంగారం ధర రూ.7,500 మాత్రమే!. దీన్ని బట్టి చూస్తే 12 నెలల్లో పసిడి ధర ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. మనదేశంలో మొదటిసారి 10 గ్రాముల బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేసింది. ధర ఎంత పెరిగినా.. పండుగ సీజన్లో బంగారానికి డిమాండ్ పెరిగే సంకేతం ఉందని 'వరల్డ్ గోల్డ్ కౌన్సిల్' వెల్లడించింది. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రానున్నాయి. ఇది ప్రజల బడ్జెట్‌లో కొంత మిగులును మిగిల్చే అవకాశం ఉంది. ఈ మిగులు బడ్జెట్ బంగారం కొనుగోలుకు దారితీసే అవకాశం ఉంది. బంగారం ధరలకు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇందులో రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్-ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, భౌగోళిక రాజకీయాలు కొంత అస్తవ్యస్తంగా మారడం వల్ల.. ప్రపంచ దేశాల్లో భయం, అనిశ్చితి ఏర్పడింది. దీంతో కేంద్ర బ్యాంకులు మరింత బంగారం కొనుగోలు చేయడం ఆరంభించాయి. ట్రంప్ సుంకాలు ప్రకటించిన తరువాత బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారంపై ఇన్వెస్ట్ చేయడం మొదలుపెట్టారు. దీంతో గోల్డ్ కొనుగోలుచేసేవారి సంఖ్య కూడా పెరిగింది. ఓ వైపు శ్రావణమాసం.. మరోవైపు వస్తున్న పండుగ సీజన్. ఇవన్నీ కూడా బంగారం ధరలను మరింత పెంచేసాయి.

## 23 నుంచి ట్రూ కలర్స్ ఐపీఓ.. షేర్ల ధరలు ఎంతంటే..




**ముంబై:** డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్ల దిగుమతి, పంపిణీదారు ట్రూ కలర్స్ కంపెనీ ఐపీఓకి సిద్ధమైంది. మార్కెట్ నుంచి రూ.128 కోట్లు సమీకరించనుంది. ఇందుకు ధరల శ్రేణి రూ.181%-%191గా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మంగళవారం (సెప్టెంబర్ 23న) ప్రారంభమై... గురువారం ముగిస్తుంది. యాంకర్ ఇన్వె స్టర్లకు సెప్టెంబర్ 22నే బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. సమీకరించిన నిధుల్లో మూలధన అవసరాలకు రూ.48.90 కోట్లు, రుణ చెల్లింపులకు రూ.40.40 కోట్లు మిగిలిన ధనాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. జీవైఆర్ క్యాపిటల్ అడ్వైజర్స్ బుకింగ్ రన్నింగ్ మేనేజర్‌గా, బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నాయి. 2021 అక్టోబర్‌లో ఏర్పాటైన ట్రూ కలర్స్ సంస్థ కోనికా మినోల్టా, హెూప్‌టెక్, ఐటెన్, పెంగ్డా, స్కైజెట్ వంటి బ్రాండ్ల నుండి డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్లను దిగుమతి చేసుకొని పంపిణీ చేస్తోంది.

## ఎస్ఎస్ఈలో మరిన్ని ట్రస్ట్‌లకు చోటు




సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజీ(ఎస్ఎస్ఈ) ప్లాట్‌ఫామ్‌ను మరింత విస్తృతపరిచేందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా నిర్ణయించింది. దీనిలో భాగంగా ఎస్ఎస్ఈ ద్వారా నిధుల సమీకరణకు మరిన్ని చారిటబుల్ ట్రస్ట్‌లను అనుమతించనుంది. ఈ బాటలో లిస్టింగ్ పరిధిని పెంచుతూ సర్క్యులర్‌ను జారీ చేసింది. ఇందుకు లాభాపేక్షలేని సంస్థ(ఎన్‌పీవో)ల నిర్వచనాన్ని విస్తృతం చేసింది. దీంతో ఎస్ఎస్ఈ లిస్టింగ్ పరిధిలోకి మరిన్ని సంస్థలు చేరనున్నాయి. ఇందుకు అనుగుణంగా 1908 ఇండియన్ రిజిస్ట్రేషన్ చట్టం, సంబంధిత రాష్ట్ర సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం, 1956 కంపెనీల చట్టంలో భాగంగా సెక్షన్ 25కింద రిజిస్టరైన కంపెనీలను తాజా మార్గదర్శకాలలోకి చేర్చింది. అయితే ఈ సంస్థల జవాబుదారీతనాన్ని పెంచుతూ సంబంధిత నిబంధనలను సైతం ప్రకటించింది. ఎలాంటి సెక్యూరిటీలను లిస్ట్‌చేయని ఎన్‌పీవోలు ఏఐఆర్ నివేదికను సొంతంగా రూపొందించి దాఖలు చేయవలసి ఉంటుంది. తద్వారా ఎన్‌పీవో ప్రధాన కార్యకలాపాలతోపాటు ఏడాది పొడవునా చేపట్టిన ప్రోగ్రామ్‌లు, మధ్యవర్తిత్వాలు, ప్రాజెక్టులను వివరణలతో తెలియజేయవలసి ఉంటుంది. ఆయా సంస్థల ప్రాధాన్యతను గుర్తించేలా వీటిని రూపొందించవలసి ఉంటుంది.

## పాక్‌తో పోరు.. ఆ ఇద్దరిపై వేటు!..

# భారత తుదిజట్టు ఇదే!

ఆసియా కప్ టీ20-2025 టోర్నమెంట్లో అసలైన పోటీ మొదలైంది. లీగ్ దశలో సత్తా చాటిన టీమిండియా, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ సూపర్-4కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టైటిల్ వేటలో భాగంగా బంగ్లా- లంక మధ్య శనివారం జరిగిన మ్యాచ్‌లో.. బంగ్లాదేశ్ సంచలన విజయం సాధించింది.

**బంగ్లా సంచలన విజయంతో**

ఆఖరి వరకు పట్టువదలకుండా పోరాడి.. శ్రీలంకను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి.. ముందంజ వేసింది. ఇక ఆదివారం (సెప్టెంబరు 21) నాటి మ్యాచ్‌లో భాగంగా చిరకాల ప్రత్యర్థులు భారత్- పాకిస్తాన్ తలపడనున్నాయి. దుబాయ్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో భారత తుదిజట్టులో కీలక మార్పు జరిగే అవకాశం ఉంది.

**బుమ్రా రీఎంట్రీ.. ఆ ఇద్దరిపై వేటు**

లీగ్ దశలో ఆఖరిగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకున్న ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడం లాంఛనమే. అదే విధంగా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా తిరిగి జట్టులోకి రానున్నాడు. ఈ క్రమంలో యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలపై వేటు పడే అవకాశాలు ఉన్నాయి.

**అక్షర్ దూరమైతే మాత్రం**

అయితే, ఒమన్‌తో మ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గాయపడిన విషయం తెలిసిందే. క్యాచ్ అందుకునే క్రమంలో కిందపడిన




అక్షర్ తల మైదానాన్ని బలంగా కొట్టుకోవడంతో.. అతడు గ్రౌండ్ వీడి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కూడా మళ్లీ ఫీల్డింగ్‌కు రాలేదు. ఈ నేపథ్యంలో పాక్‌తో మ్యాచ్‌కు అక్షర్ దూరమయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే అర్ష్‌దీప్ లేదంటే హర్షిత్‌లలో ఒకరు తమ స్థానాన్ని నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో టీమిండియా తరఫున వంద వికెట్ల క్లబ్‌లో చేరిన అర్ష్ వైపు మేనేజ్‌మెంట్ మొగ్గుచూపుతుందా?.. లేదంటే హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ప్రియ శిష్యుడు హర్షిత్‌కు ఓటు వేస్తుందా? అన్నది చూడాల్సి ఉంది. ఈ స్వల్ప మార్పులు మినహా భారత్ పాత జట్టుతోనే పాక్‌తో బరిలో దిగే అవకాశం ఉంది.

**గ్రూప్-ఎ టాపర్‌గా టీమిండియా**

గ్రూప్-ఎలో భాగంగా యూఏఈ, పాకిస్తాన్, ఒమన్ జట్లపై హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమిండియా.. టాపర్‌గా సూపర్-4లో అడుగుపెట్టింది. ఇదే గ్రూపు నుంచి యూఏఈ, ఒమన్‌లపై విజయాలతో పాక్ కూడా సూపర్-4కు అర్హత సాధించింది. మరోవైపు.. గ్రూప్-బిలో అఫ్గనిస్తాన్, హాంకాంగ్‌లను ఎలిమినేట్ చేసి.. శ్రీలంక, బంగ్లాదేశ్ క్వాలిఫై అయ్యాయి.

**భారత తుదిజట్టు అంచనా:**

అభిషేక్ శర్మ (ఓపెనర్), శుబ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్-ఓపెనర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్-బ్యాటర్), తిలక్ వర్మ (బ్యాటర్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్ బ్యాటర్), శివం దూబే (ఆల్‌రౌండర్), హార్దిక్ పాండ్యా (ఆల్‌రౌండర్), అక్షర్ పటేల్ (ఆల్‌రౌండర్)/అర్ష్‌దీప్ సింగ్ (పేసర్), వరుణ్ చక్రవర్తి (స్పిన్నర్), కుల్దీప్ యాదవ్(స్పిన్నర్), జస్‌ప్రీత్ బుమ్రా (పేసర్)

## రెండు స్వర్ణ పతకాలు.. తొలి భారత అథ్లెట్‌గా వేల్‌కుమార్

ఇంటర్నెట్ డెస్క్: నార్వే వేదికగా జరిగిన ప్రపంచ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ ఆనంద్‌కుమార్ వేల్‌కుమార్ చరిత్ర సృష్టించాడు. ఆదివారం నిర్వహించిన 42 కి.మీ మెన్స్ మారథాన్‌లో స్వర్ణం గెలిచాడు. అంతకుముందు 1000 మీటర్ల స్ప్రింట్‌లోనూ స్వర్ణం, 500 మీటర్ల స్ప్రింట్‌లో కాంస్య నెగ్గాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో రెండు సార్లు విజేతగా నిలిచిన తొలి భారతీయుడిగా రికార్డు నమోదు చేశాడు. అలాగే మూడు పతకాలు సాధించిన ఏకైక భారత అథ్లెట్.

చాలా కష్టమైనా సరే..

1000 మీటర్ల స్ప్రింట్‌తో పోలిస్తే 42 కి.మీ మారథాన్ చాలా కష్టమైంది. అద్భుతమైన నైపుణ్యాలు ఉంటే కానీ ఇందులో విజయం సాధించలేరు. సుదీర్ఘంగా సాగే రేసును వ్యూహాత్మకంగా పూర్తి చేయాలి. వేల్‌కుమార్ తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాడు.



## స్పోర్ట్స్

## ఇంగ్లండ్‌పై హిట్.. ఆసియా కప్‌లో ఫ్లాఫ్.. గిల్ ఎందుకిలా..?




భారత టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. కెప్టెన్‌గా మొదటిదైన ఇంగ్లండ్ గడ్డపై సెంచరీల మోతతో అత్యధిక పరుగుల వీరుడిగా అవతరించిన గిల్.. ఆసియ దేశాల టోర్నీలో మాత్రం అలవోకగా వికెట్ ఇచ్చేస్తున్నాడు. అభిషేక్ శర్మకు జోడీగా ఇన్నింగ్స్ ఆరంభిస్తున్న అతడు మూడు మ్యాచుల్లో కలిపి 35 రన్స్ చేశాడంతే. టెక్నిక్ పరంగా తిరుగులేని గిల్ పొట్టి ఫార్మాట్‌కు తగ్గట్టు దూకుడుగా ఆడబోయి వెనుదిరుగుతున్నాడు. అభిషేక్ తరహాలో దంచికొట్టబోయిన గిల్.. బౌలర్ల వ్యూహంలో చిక్కుకొని డగౌట్ చేరుతున్నాడు. దాంతో.. సూపర్-4 లో ఆదవారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌లోనైనా ఈ డాషింగ్ బ్యాటర్ విలువైన ఇన్నింగ్స్ ఆడాలని కెప్టెన్ సూర్య, కోచ్ గంభీర్ ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యువకెరటం గిల్‌కు మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా అమూల్యమైన సలహా ఇచ్చాడు. 'ఆసియాకప్‌లో అంచనాలను అందుకుంటూ అభిషేక్ ఇరగదీస్తున్నాడు. అతడు 200 స్ట్రయిక్ రేటుతో ఆడుతూ జట్టుకు శుభారంభం ఇస్తున్నాడు. మెరుపు వేగంతో షాట్లు ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడిలో పడేస్తున్నాడు. కానీ, గిల్ మాత్రం అట్టర్ ఫ్లాఫ్ అవుతున్నాడు. ఎందుకుంటే.. అతడు అభిషేక్‌లా దూకుడుగా ఆడాలని చూస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో యూఏపై 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన వైస్ కెప్టెన్ .. పాక్‌పై స్వల్ప స్కోర్‌కే ఆయూబో ఓవర్లో ఔటయ్యాడు. లీగ్ దశ చివరి మ్యాచ్‌లో ఒమన్‌పై చెలరేగిపోతాడనుకుంటే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు గిల్. టీ20ల్లో సంజూ శాంసన్ బదులు ఓపెనర్ ఛాన్స్ కొట్టేసిన గిల్ అతడిలా ఆడే క్రమంలో విఫలమవుతున్నాడు. ఇదంతా దూకుడుగా ఆడాలనే తాపత్రయంతో వచ్చిన ఇబ్బంది. అలా కాకుండా గిల్ ఐపీఎల్‌లో ఎలాగైతే తనదైన స్టయిల్లో ఎక్కువ ఓవర్లు ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించేవాడో.. ఇకపై సూపర్ 4 మ్యాచుల్లోనూ అదే చేయాలి. అతడు కనీసం ఏడు నుంచి 10 ఓవర్లు నిలబడితే చాలు పరుగులు వాటంతటవే వస్తాయి. ఒకవేళ గాయంతో బాధపడుతున్న అక్షర్ పటేల్ పాక్‌పై ఆడకుంటే.. బ్యాటింగ్ బలం తగ్గుతుంది. అందుకే.. దాయాదిపై గిల్ ఎక్కువ ఓవర్లు ఆడాల్సి వస్తుంది' అని చోప్రా వెల్లడించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వీడ్కోలుతో ఇంగ్లండ్ పర్యటనకు సారథిగా ఎంపికైన గిల్.. తనలోని విధ్వంసక బ్యాటర్‌ను ప్రపంచానికి చూపించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో 75.40 సగటుతో నాలుగు సెంచరీలు బాదిన అతడు ఏకంగా 754 పరుగులు సాధించాడు. కానీ.. దుబాయ్‌లో టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో మాత్రం తేలిపోతున్నాడీ రన్ మెషీన్. దాంతో.. మిడిలార్డర్‌పై ఎక్కువ భారం పడుతోంది. అలాకాకుండా ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడినట్టు నిదానంగా మొదలెట్టి.. ఆఖర్లో సునామిలా చెలరేగాడంటే సూపర్ 4 దశలోనూ భారత జట్టుకు తిరుగులేనట్టే.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com